www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 14   సంచిక : 308   శనివారం, జూలై 19, 2025 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400







## రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే
# అధికారం

- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా...
- రాయలసీమ లిఫ్ట్ చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,జులై 18:** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా మిగతా2లో...

## పదేళ్లుగా మా బావను
# వెంటాడుతున్నారు

**- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ, జూలై 18:** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా మిగతా2లో...



2లో


## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

# వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

- పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జులై 18:** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేం ద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. మిగతా2లో...



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు
# ఎన్‌కౌంటర్

**- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన**

**రాయ్‌పూర్,జూలై 18:** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మిగతా2లో...



2లో

## టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!

## ఒక్క కేసులోనూ ఆధారం
# చూపడం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు




**ఖమ్మం,జూలై18:** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మిగతా2లో...

## హైడ్రా చర్యలతో
# అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,జులై 18:** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువు లను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక మిగతా2లో...



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో
# భారీ వర్షం

**- లోతట్టు ప్రాంతాలు జలమయం**

**హైదరాబాద్,జులై 18:** నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మిగతా2లో...

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు-ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు.కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్‌ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. ఢిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసి.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మ కుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరి ంచడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం.హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్‌ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి



**నాగార్జునసాగర్,జులై18:** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

# టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!



**/హైదరాబాద్:జూలై 18:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు శుక్రవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా పంపించారు. ఈ మేరకు తన రాజీనామాను ఆమోదించాలని ఈ లేఖల్లో అశోక్ గజపతిరాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. తాజాగా గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజును కేంద్రం నియమించింది. దీంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అశోక్ తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు-చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడిం చారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పం దించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగు తోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృ తులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగి సిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాల ని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు-

# ఎన్.హెచ్.ఆర్.సి ములుగు జిల్లా చైర్మన్ గా తాండూరి శ్రీధర్ నియామకం



**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18 (పీపుల్స్ న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా చైర్మన్ గా తాండూరి శ్రీధర్ ను ఎన్. హెచ్.ఆర్.సి జాతీయ చైర్మన్ డాక్టర్.మహ్మద్ యాసిన్,ఆదేశానుసారం రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లా చైర్మన్ గా తాండూరి శ్రీధర్ ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను,సంస్థ విధి విధానాల ప్రకారం సద్వినియోగం చేసుకుంటానని,తన నియమాకానికి సహకరించినా జాతీయ చైర్మన్ మహ్మద్ యాసిన్ కు,రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్ కు,చల్లూరి మహేందర్, తన నియామకనికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు

**ఉచిత బియ్యం పంపిణీ తో కడుపు నిండా తిండి తింటున్న పేదలు.**
**ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు.**
**ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉంది.**
**ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి,**
**గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**







**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18 (పీపుల్స్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉందని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేటగ్రామ పంచాయతీ లో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రేషన్ కార్డు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.రేషన్ కార్డులు మంజూరు కోసం గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరిగిందని,నేడు అర్హులైన వారందరికీ నూతన్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో 222 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని సంబంధిత అధికారులను అభినందించారు. సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడంతో కడుపునిండా తిండి తిని కంటి నిండా నిద్రపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు.మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పలు వ్యాపారాల్లో అవకాశం కల్పిస్తూ మహిళా గ్రూపు సంఘాలకు ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేసిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు నిరాశ చెందవద్దని విడతల వారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక కొందరు రాజకీయం చేస్తున్నరని, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న రోజులలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లోనీ నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 6 వేల 207 కొత్త కార్డులను, 20 వేల 609 కార్డులో కుటుంబ సభ్యుల చేర్చడం జరిగినదని, అర్హులకు నూతన కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 97వేల 634 రేషన్ కార్డులు ఉండగా వారందరికీ మూడు నెలల సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరిగిందని అన్నారు.అంతకుముందు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కోటి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అంతర్గత సిసి రోడ్లకు డ్రైనేజీలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు.బూర్గుపేట మారేడుగొండ చెరువు నుండి నీటి విడుదలను చేశారు.అడవి రంగాపూర్ గ్రామంలో 3.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం ను శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ మన్సూర్ నాయక్, డి ఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ గిరి బాబు, ఎంపి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణమాదిగ 25 న భూపాలపల్లి రాక

**వేలాదిగా తరలి రండి మీ హక్కులను సాధించుకోండి**
**ఏం అర్ పి యస్ జిల్లా ఇన్చార్జి**
**రుద్ర రాపు రామచందర్**
**విహెచ్పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అబ్బోరి**
**వినోద్ రెడ్డి**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి జూలై 18 (పీపుల్స్ న్యూస్) :** భూపాలపల్లి జిల్లాలోని వికలాంగుల జిల్లా సదస్సు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి అంబాల చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కో ఇన్చార్జి. అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాకు మంద మందకృష్ణ మాదిగ రానున్న సందర్భంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ను తప్పి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పారని. వికలాంగులకు 6000 .వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రిజర్వేషన్లు నాలుగు శాతం రాజకీయంగా సంక్షేమాలు అమలు చేయాలని వారి ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా చూస్తే ఊరుకునేది లేదని వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్లను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. మరియు ముఖ్యఅతిథిగా రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 25న రానున్న తరుణంలో గ్రామాల్లోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సం

# ఫామ్ ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ

**రైతులందరికీ ప్రభుత్వం ఆసరా.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18 ( పీపుల్స్ న్యూస్):** రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగు తుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు (5) ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు. నాలుగు(4) సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ.17,463/-నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు.రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 3 టన్నుల దిగుబడి, ఏడవ (7) సంవత్సరం నుండి (10) పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు.అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండల లోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్ సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు, జిల్లా ప్రతినిధి జూలై 18 (పీపుల్స్ న్యూస్):** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టి ఎస్ జె యు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షుడు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. సమావేశంలో టి ఎస్ జె యు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రత్ విజయాకర్, అదేవిధంగా టి ఎస్ జె యు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

**మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వండి.**
**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేయాలి.**
**వస తి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు**
**ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి,**
**గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ**
**మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**






**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18 (పీపుల్స్ న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ హాస్టల్లు, సంక్షేమ శాఖ అధికారులతో రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల మీద నమ్మకం కలిగి ఈ 2025-26 విద్యా సంవత్సరం వసతి గృహాల్లో చదివే విద్యార్థులశాతం పెరిగిందన్నారు. చదువుకోవడానికి సుదూర ప్రాం తాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇక్కడి వాతావరణం అలవాటయ్యే వరకూ ప్రిన్సిపాళ్లు శ్రద్ధ వహించాలని,వారి మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ హాస్టళ్లను ఆర్‌బీఎసకే బృందాలు సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని, వంటకు నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నా రు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శుద్ధమైన తాగునీటిని అందించాలని చెప్పారు పారిశుధ్యం, రోజువారీ మెనూ, ప్రతీ విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరా ల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లో స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, ప్రతీనెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని,ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పట ికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.పిల్లలు ఏమైనా మత్తు పదార్థాలు వాడినట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఏలాంటి సమస్య లేకుండా ఇంటర్ లో ప్రథమ స్థానంలో, టెన్త్ లో ములుగు జిల్లాకు 8 వ స్థానం రావడం జరిగిందను అన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ 83 హాస్టల్ ల వార్డెన్లు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ, వృద్ధుల, వితంతుల, ఆసరా పెన్షన్ ల పెంపు పోరాటాన్ని ఉధృతం చేస్తాం..

**ఎమ్మార్పియస్ ఎం ఎస్ పి ములుగు జిల్లా ఇంచార్జీలు చాతాళ్ళ రమేష్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ**

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 18( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కు 23-07-2025 రోజున వికలాంగుల జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు రాక ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏంపల్లి జాషువా మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్), ఎమ్మార్పియస్, ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మంచోజు చంద్రమౌళిచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ళ రమేష్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్



6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి.ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి.ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలి ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల హక్కుల చట్టం 2016 సమర్ధవంతంగా అమలుకై వెంటనే స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలు వెంటనే నియమించాలి.ఎన్నికల హామి ప్రకారం అన్ని రకాల ఆర్టిసి బస్సులలో ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలి.

ఈ సమావేశం ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ వావిలాల స్వామిమాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా సినియర్ నాయకులు వి హెచ్ పి ఎస్ మండల సీనియర్ నాయకులు మోహన్ రావు ఏంపల్లి శంకర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మంగపేట మండల ఇన్చార్జి వి హెచ్ పి ఎస్ ఏటూరు నాగారం మండల అధ్యక్షులు గార మలయ్య ఆత్మూర్ లక్ష్మయ్య మాదిగ మండల ఇంచార్జి మామిడాల మహేష్ మాదిగ వి హెచ్ పి ఎస్ నాయకులు దాసరి బిక్షపతి ఈషా వల్ల వాసు గడదాసు సతీష్ జోగడి శేఖర్ కర్ల నాగమణి అయినాల పద్మ అయినాల రాజేష్ గార నాగరాజ్ పెద్ద బోయిన సమ్మయ్య పెద్ద బోయిన సమ్మక్క బోగిరి ముత్తయ్య బేగ నిర్మల రామదాసు రంజిత్ బోగిరి ముత్తయ్య నరుర్ శంకర్ శివనేని గీత ఉట్కూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తా

**జనగామ:** దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని ప్రారంభిం చారు ఎర్రబెల్లి దయాకర్‌రావు.పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి ఎర్రబెల్లి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని చెప్పుకొచ్చారు ఎర్రబెల్లి దయాకర్‌రావు.కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై నిన్న(గురువారం) అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు

**కరీంనగర్:** కాంగ్రెస్ పారీ సంస్థాగత పునర్నిర్మాణంపై దృష్టిసారించడంతో పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అధికారంలో లేకపోవడం, ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చినా అటు సంస్థాగత పదవులు గానీ, ఇటు నామినేటెడ్ పదవులు దక్కక నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, క్రియాశీల కార్యకర్తలు, గ్రామీణస్థాయి నాయకుల్లో ఇప్పుడు ఉత్సాహం మొదలైంది. పార్టీ ఆధిష్టానవర్గం సంస్థాగత పునర్నిర్మాణంపై దృష్టిసారించడమే కాకుండా ఉమ్మడి జిల్లాల స్థాయిలో ఇన్చార్జీలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించడంతో వారు తమకు అప్పగించిన బాధ్యతల్లో పనిచేయడం ప్రారంభించారు.. ఉమ్మడి జిల్లా సంస్థాగత ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని జిల్లాల్లో పర్యటన ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన సమావేశం ఏర్పాటు చేసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక జిల్లా ఉపాధ్యక్షున్ని, ప్రతి బ్లాక్ నుంచి ఒక ప్రధాన కార్యదర్శిని, ప్రతి మండలం నుంచి ఒక కార్యదర్శిని తీసుకుంటామని ప్రకటించారు. క్షేత్రస్థాయి నేతలు ఆయా



పదవుల క్రీడ కోసం అప్పుడే తమ ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూడా తీవ్రమైన పోటీ నెలకొన్నది.ప్రయత్నాలు ముమ్మరం చేసిన నేతలుసంస్థాగత ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో సమావేశం ఏర్పా టు చేయడంతో డీసీసీ పదవిని ఆశిస్తున్నవారు అలర్ట్ అయి అందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రధానంగా పదవి కోసం ప్రస్తుతం కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్లమెంట్ స్థానానికి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వెలిచాల రాజేందర్రావు, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కుర్ర సత్యప్రసన్నరెడ్డి, సీనియర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి పోటీ పడుతున్నారువీరంతా వారి వారి స్థాయిల్లో అటు మంత్రులతో, పార్టీలో కీలక నేతలతో కలిసి తమకు పదవి, లభించేలా చూడాని కోరుతున్నట్లు సమాచారం. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లాలోనే ఉన్న అద్దంకి దయాకర్‌ను కలిసి తాను ఎన్ఎస్ఈయూఐ నుంచి పార్టీ ప్రస్థానం ప్రారంభించి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి వరకు వచ్చి అంకితభావంతో పనిచేస్తున్నానని, మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గత రెండు దశాబ్దాలుగా సేవలందించానని, తన కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మరి దీనిపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# హెచ్‌సీఏ స్కామ్ ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు

**హైదరాబాద్, జులై 18:** హెచ్‌సీఏ స్కామ్ కేసులోసీఐడీ విచారణ కొనసాగుతోంది. ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు నిర్వహిస్తోంది. హెచ్‌సీఏ అక్రమాల కేసులో నిందితుల సీన్ రీకన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం ఏ1 నిందితుడు జగన్ మోహన్ రావును ఉప్పల్ స్టేడియానికి తీసుకెళ్లారు సీఐడీ అధికారులు. ఉప్పల్ స్టేడియంలోని హెచ్‌సీఏ కార్యాలయంలో అధికారులు సోదాలు చేస్తున్నారు. అనంతరం ఉప్పల్ స్టేడియం నుంచి శ్రీచక్ర క్లబ్‌కు నిందితులను తరలించనున్నారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావుతోపాటు ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత, క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్‌లతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయనున్నారు. హెచ్‌సీఏ అక్రమాలపై నిందితులను సీఐడీ రెండో రోజు విచారిస్తోంది. విచారణలో





భాగంగా సీఐడీ కార్యాలయం నుంచి నేరుగా ఉప్పల్ స్టేడియానికి నిందితులను తీసుకెళ్లారు. అక్కడే ఏ1 నిందితుడితో సీన్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు. హెచ్‌సీఏ కేంద్రంగా నడిచిన అక్రమాల న్నింటిపై సుదీర్ఘంగా దర్యాప్తు కొనసాగుతోంది. సీఐడీ విచారణ లో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఎన్నిక, ఐపీఎల్ టికెట్ల వివాదం, బీసీసీఐ నుంచి వచ్చిన నిధుల గోల్‌మాల్‌పైనా దర్యాప్తు జరుగుతోంది. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయగా.. జగన్ మోహన్ రావు కీలకమైన వ్యక్తి. హెచ్‌సీఏ స్కామ్‌లో జగన్ మోహన్ రావు పాత్ర కీలకమని సీఐడీ గుర్తించింది. దాదాపు రెండు సంవత్సరాల వ్యవధిలోనే బీసీసీఐ నుంచి రూ. 170కోట్ల నిధులు వచ్చాయి. ఈ నిధులకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్రమాలు జరిగాయని సీఐడీ గుర్తించింది.

# ప్రజలే తమ ఆస్తులు కాపాడుకోవాలి
# హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపు



**హైదరాబాద్:** ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే తమ ఆస్తులను పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి నేడు పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి. హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై రంగనాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థా యిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.ఏడాదిలో ఎన్నో సవాళ్లు..ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.ఆ క్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహా యింపు ఇచ్చాం.హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని చెప్పారు రంగనాథ్ఒవైసీ కళాశాలపై ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుత ున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం.ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి? ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు” అని కమిషనర్ రంగనాథ్ అన్నారు

# మాజీ ఎంపీటీసీ కుంటయ్య కుటుంబానికి కేటీఆర్ భరోసా

**సిరిసిల్ల రూరల్, జూలై 18:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్యకు కుటుంబ సభ్యులను సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఇటీవల పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డ మాజీ ఎంపీటీసీ కుంటయ్య, కుంటయ్య కుటుంబానికి హామీ



ఇచ్చినట్టుగానే తన చిన్న కుమార్తెకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించారు. పెద్ద కుమార్తె వివాహ పూర్తి బాధ్యత తమదేనని కుంటయ్య భార్య, కుటుంబ సభ్యులకు భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జెడ్పీచైర్మన్అరుణ,అడ్డగట్ల భాస్కర్, కుర్మా రాజయ్య, క్యారమ్ పర్శరములు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో రక్తదానం



**నకిరేకల్, జూలై 18 :** ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు నోముల శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మెయిన్ సెంటర్‌లో శుక్రవారం పెద్దఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా యువకులు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదె శివ, నోముల శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు వెలుగులతో నింపిన సూర్యుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కాళేశ్వరం నీళ్లు తీసుకొచ్చిన భగీరథుడు జగదీశ్‌రెడ్డి అని కొనియాడారు.ప్రత్యేకంగా నకిరేకల్ నియోజకవర్గానికి పదేండ్లలో మున్సిపాలిటీ ఏర్పాటు, వంద పడకల ఆస్పత్రి, పట్టణంలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, నిమ్మకాయల మార్కెట్, జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు, బ్రాహ్మణ వెల్లంల, అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టులపై చొరవ చూపుతూ నియోజకవర్గానికి సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, సోషల్ మీడియా నాయకుడు మెండె సురేశ్‌యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు వంటల చేతన్, సాయి కళ్యాణ్, జిల్లా సంపత్, మట్టిపల్లి నాగరాజు యాదవ్, ముక్కాముల శ్రీను, గజ్జి నాని యాదవ్, చింతమల్ల వెంకటేశ్, మండలం సతీశ్, గజ్జి నాగరాజు, కందికంటి నాగబాబు, శింగరి శివకుమార్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# గురుకులాల్లో జరుగుతున్న
## ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే : ఏబీవీపీ

**హనుమకొండ:** రాష్ట్రంలోని గురుకులాల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలుప్రభుత్వ హత్యలేనని ఏబీవీపీరాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబుఆరోపించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం, స్వార్థపూరిత ఆలోచనలతో తెలంగాణ ఆర్థిక సంక్షోభంతో



సతమతమవుతుంని పేర్కొన్నారు.పేద , బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లు నరకకూపాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో విద్యకు 14 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణలో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నా రన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పయిజన్ బారినపడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇంతవరకు వర్సిటీకి పాలకమండలి లేక, బోధన, బోధనేతర పోస్టులు లేక పరిశోధ నకు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో గారడి మాటలు చెప్పి రైతులను రుణమాఫీ పేరుమీద మోసం చేసిందని ఆరోపించారు. సమావేశంలో హాస్టల్స్?? కన్వీనర్ వెలుతుల రాజకుమార్, వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరేపల్లి సుజిత్, జిల్లా కన్వీనర్ హరిచరణ్, శ్రీనివాస్, శివ, శ్రీశాంత్, త్రినీష్, రాజకుమార్, సిద్ధార్థ, రాకేష్ పాల్గొన్నారు.

## 27న నల్లగొండ ఎన్జీ కాలేజీ వ్యవస్థాపక దినోత్సవం
# టాపర్స్‌కు గోల్డ్ మెడల్స్ బహూకరణ





**రామగిరి, జూలై 18 :** నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఎన్జీ) వ్యవస్థాపక దినోత్సవం, టాపర్స్‌కు గోల్డ్ మెడల్ పంపిణీ ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. శుక్రవారం కళాశాలలోని తన చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కళాశాలలోని 27 యూజీ, 6 పీజీ కోర్సుల్లో 4 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివి ఆయా కోర్సులో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ పంపిణీని కళాశాల పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో 2021-2025 బ్యాచ్ వరకు మొత్తం 83 మంది విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా దాతలు బంగారు పతకాల పంపిణీకి ముందుకు వచ్చి రూ.1.5 లక్షలు డిపాజిట్ చేస్తే దానిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది వారు సూచించిన పేరుతో విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహూకరించనున్నట్లు చెప్పారు.ఈ నెల 27న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం, గోల్డ్ మెడల్ పంపిణీనికి ముఖ్య అతిథిగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, గౌరవ అతిథులుగా తెలంగాణ కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ డీఎస్ ఆర్ రాజేంద్రసింగ్, ప్రొఫెసర్ పి.బాలబాస్కర్, ఎంజీయూ సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, తెలంగాణ కళాశాల విద్య విశ్రాంత ఆర్‌జేడీ ప్రొ. జి.యాదగిరి తదితరులు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాల సీఓఈ డాక్టర్ బి.నాగరాజు, తెలుగు విభాగం సీనియర్ అధ్యాపకులు వెల్దండ శ్రీదర్ పాల్గొన్నారు.

# పీపుల్స్ అధినేతకు పలువురు శుభాకాంక్షలు జన్మదిన సందర్భంగా కార్యాలయంలో వేడుకలు






**కుత్బుల్లాపూర్ : జూలై 18 (పీపుల్స్ న్యూస్)**

అక్షరమే ఆయుధంగా , ప్రజల సమస్యల పై నిరంతరం అక్షరాలను సంధిస్తూ.. ముందుకు దూసుకుపోతున్న పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక అధినేత కే .శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకులను పత్రిక కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వివిధ పత్రికల ఎడిటర్లు , స్టేట్ బ్యూరోలు , జిల్లా ఇన్చార్జులు , సీనియర్ జర్నలిస్టులు , స్థానిక నాయకులు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకొని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ తనదైన శైలిలో పత్రికా రంగంలో ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. జర్నలిజం అంటేనే సవాలుగా మారిన ఈ రోజుల్లో పీపుల్స్ న్యూస్ పత్రిక ప్రజల అభిమానాన్ని చూర గోనెల ఎదిగిన తీరు పత్రికకు దక్కిన గౌరవమని కొనియాడారు. సందర్భంగా పీపుల్స్ న్యూస్ దినపత్రిక అధినేత కే శ్రవణ్ కుమార్ స్పందిస్తూ... తన జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆదరాభిమానాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బాలరాజు, శేషారెడ్డి, దేవేందర్, శ్రీకాంత్, పంతం వెంకటేష్ , కుళ్ళ రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.















# అక్రమ సెల్లారులో భారీగా వరద నీరు..












## - ప్లాట్ నెంబర్ 128 సెల్లారులో 4 అడుగుల ఎత్తు వరద నీరు.!?

## - లంచాలు ఇస్తే... డబుల్ సెల్లార్ అయిన ఓకే..!

**కుత్బుల్లాపూర్ : జూలై 18 (పీపుల్స్ న్యూస్)**

అక్రమ నిర్మాణాలతో జరిగే ప్రమాదాలను ముందస్తుగానే పసిగట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇస్తున్నారు. గాజులరామారం మైసూర్ బేకరీ కి ఎదురుగా ప్లాట్ నెంబర్ 128 లో ఓ నిర్మాణదారుడు %+%o2 నిర్మాణానికి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని , ఓ భారీ సెల్లార్ తో పాటు అదనంగా మరో అంతస్తు పూర్తి కమర్షియల్ బిల్డింగా మార్చారు. ఇంత బహిరంగంగా ప్రధాన రహదారికి సమీపంలోనే ఇలా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు పైసల మత్తులో తూలుతున్నట్లు తెలుస్తోంది.

**సెల్లారుపై ముందే హెచ్చరించిన విననని అధికారులు..!?**

గాజులరామారం 128 ప్లాట్ నెంబర్ లో సదరునిర్మాణదారుడు నిర్మించిన సెల్లార్ వలన భవిష్యత్తులో అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ముందే పట్టణ ప్రణాళిక అధికారులకు పలువురు హెచ్చరించినప్పటికీ వారు మాత్రం విని విననట్లు నటించారే తప్ప సమస్యను పరిష్కరించే దిశగా వారు ఏ మాత్రం ఆలోచించలేకపోయారని ప్రజలు మండిపడుతున్నారు. శుక్రవారం ఒక గంట సేపు పడిన భారీ వర్షానికి అక్రమ సెల్లార్ మొత్తం నీట మునిగింది. సుమారు నాలుగు అడుగుల మేర నీరు చేరింది. ఒకవైపు విద్యుత్ తీగలు తీవ్ర ప్రమాదాన్ని హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణంలో ఎవరూ లేరు కాబట్టి ప్రమాదం జరగలేదని, ఒకవేళ నా నిర్మాణంలో ఎవరైనా నివసిస్తూ ఉంటే తప్పనిసరిగా ఇబ్బందులు గురి అవకాశం ఉందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు.

**ఇప్పటికైనా అధికారులు స్పందించాలి..**

పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపకపోతే సమస్యను ఎదుర్కొనేది ఆ నిర్మాణంలోకి వచ్చిన కిరాయిదారులే తప్ప యజమానులు కాదన్న విషయం తెలుసుకోవాలని పలువురు విమర్శిస్తున్నారు. చిన్నపాటి వర్షానికి సెల్లార్ లో భారీగా నీరు చేరితే... ముందున్న వర్షాకాలంలో ఈ అక్రమ నిర్మాణం పరిస్థితి ఏంటని ప్రజలు ముందే హెచ్చరిస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులు అయితే ఇప్పటికైనా సదరు నిర్మాణదారుడు ఏర్పాటుచేసిన అక్రమ సెల్లార్ను పూర్తిగా మట్టితో నింపి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్ధతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే



ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గింఉకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

---

## హామీల అమలుతో
# రేవంత్ సత్తా

- పథకాలను గట్టెక్కించే యత్నం
- సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

**హైదరాబాద్,జూలై18:** ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం..




రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

---

# కౌలు రైతులపై వివక్ష

- హక్కుల కోసం రైతుల ఆందోళన



**ఏలూరు,జూలై18:** వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

---

# నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

- అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
- కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,జూలై18:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరపున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు-న్నట్లు- తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరపున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని





పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం అమలు చేయాలి..

### ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి

**మణుగూరు:**మణుగూరు: రాష్ట్రంలో ప్రతి మహిళకు నారి న్యాయం ద్వారా మహాలక్ష్మి పథకం 2500 వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి అన్నారు శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిట్టల నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శి ఎం జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పథకం అమలు చేయడం వలన సమస్యలు తలెత్తయన్నారు ఇది సరైన పద్ధతి కాదన్నారు ప్రతి పేద కుటుంబానికి ఒక మహిళకు ఏడాది లక్ష రూపాయలు సాయం చేస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు కేంద్ర , ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేస్తామని అమలు చేయలేదన్నారు. అధికార మైత్రి ద్వారా మహిళలకు చట్ట పరమైన హక్కులు మరియు ప్రభుత్వ పథకాల గురించి తెలియజేసేందుకు ప్రతి గ్రామంలో అధికార మైత్రి నియమిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. డైరెక్ట్ గా



మహిళా ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పనులకు సంబంధం లేకుండా ప్రతి రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు అందించాలన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పేదలు జీవితాలు దుర్భరంగా తయారవుతున్నాయని అన్నారు. మహిళల ముందుంటు న్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 33% రిజర్వేషన్ మహిళ బిల్లును వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నత్త నడకలు ఉన్నాయని మహిళలకు ప్రవేశపెట కేంద్రంలో బిజెపి మహిళా హక్కులను కాలరాస్తుందని కాలరాస్తుందన్నారు. మహిళలకు



రక్షణ లేదని పని ప్రదేశాలలో కానీ ఎక్కడ చూసినా మహిళలకు అవమానాలు ఎదురవు తున్నాయని తెలిపారు. మహిళా రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ గ్రామాన మహిళలకు రక్షణ కల్పించే విధంగా కార్యక్రమాలు మహిళలకు చైతన్యం తీసుకురావాలని కోరారు మహిళా నాయకులు గ్రామాలలో పర్యటించి మహిళా సమస్యల పై అధ్యయనం చేయాలన్నారు ఈ సమావేశంలో మహిళా సంఘం కార్యదర్శి తోట పద్మ. గౌరీ. సారిక. ముత్యాలు. కొడిశాల ధన. ఎస్.కె కతిజ బేగం తదితరులు పాల్గొన్నారు

# సిద్ధాంతి హరిజన బస్తి వాసులకు కాముని చెరువు ఒక్కన దారి ఇవ్వాలి



ఎమ్మార్వో రవీందర్ దత్తుకు వినతి పత్రం

**రాజేంద్రనగర్, జులై 18.**పురపాలక పరిధి లోని సిద్ధాంతి హరిజన బస్తికి చెందిన వారికి కాముని చెరువు పక్కన దారి ఇవ్వాలని శంషాబాద్ మండల తాహసీల్దార్ రవీందర్ దత్తుకు, కాంగ్రెస్ నాయకులు నగరి ప్రీతం కు హరిజన బస్తి వాసులు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్, నియోజక వర్గం శంషాబాద్ పురపాలక పరిధి లో శుక్రవారం సిద్ధాంతి హరిజన బస్తి వాసులు తహసీల్దార్ రవీందర్ దత్తుకు,నగరి ప్రీతం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ హరిజన సంఘం అధ్యక్షులు పోతుగంటి రాజా రత్నం మాట్లాడుతూ శంషాబాద్ కాముని చెరువు పక్కన అప్పట్లో సిద్ధాంతి హరిజన బస్తి వాసులకు ఇనామ్ భూమి 4ఎకరాలు రైతులకు ఇవ్వడం జరిగిందని, కొన్నేళ్లుగా హరిజన బస్తివాసులు కాముని చెరువు పక్కకు ఉన్న మార్గం నుంచి తమ పొలాలకు వెళ్లి వచ్చేవారమని, కొన్ని ఏళ్ల నుంచి ఇలానే వెళ్లే వాళ్ళమని, అయితే గతంలో కొందరు సమాధులు ఇక్కడ ఏర్పాటు చేయడం, ఇటీవల ఆ సమాధులకు సంబంధించిన వాళ్ళు దారిని మూసివేయడం జరిగిందని,సిద్ధాంతి బస్తికి చెందిన వారు పొలాలకు వెళ్లకుండా దారిని మూసి వేయడం జరిగిందని అధికారులు దృష్టి సారించి మాకి దారిచ్చే విధంగా న్యాయం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాచమల్ల జగన్మోహన్. ట్రెజరర్ చిన్నగండు నరేష్, ఉపాధ్యక్షులు



పెద్దగండు ఉదయ్ నిరంజన్, రాచమల్ల చిట్టిబాబు, పోతుగంటి పెంటయ్య, చిన్న గండు ప్రవీణ్, జాయింట్ సెక్రటరీలు శుభోద్, పవన్ కుమార్, జ్ఞానేశ్వర్, రమేష్, విజయ్, రాజు, చంద్రశేఖర్, శివకుమార్, యాదయ్య, ప్రభాకర్,సహదేవ్, రాజేందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి గృహ సంరక్షణ అవంతరాలు లేని గర్భధారణకు భరోసా

### - పినపాక వైద్యురాలు దుర్గాభవాని

**పినపాక:**పినపాక మండలం లోని గ్రామంలో గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ఎంచుకునేలా ప్రోత్సహించడంపై పినపాక ప్రాథమిక వైద్యురాలు దుర్గ భవాని శుక్రవారం ప్రసూతి గృహ సందర్శన చేపట్టారు. ఆమె గర్భిణీ స్త్రీలకు సురక్షితమైన మాతృత్వం కోసం సంస్థాగత ప్రసవం ప్రాముఖ్యతను వివరించారు. ప్రసవానికి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలపై అవగాహన పెంచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాల గురించి సమాచారం, కౌన్సెలింగ్ అందించారు, నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులు, అవసరమైన పరికరాలు, అత్యవసర సంరక్షణ అందుబాటులో ఉన్నాయి అని ఆమె అన్నారు. ఈ చురుకైన విధానం ఆసుపత్రి ప్రసవాల గురించి ఆందోళనలు లేదా అపోహలను పరిష్కరించడానికి ఆశించే తల్లులలో సమాచారంతో



కూడిన నిర్ణయం తీసుకోవడాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది అని ఆమె అన్నారు. ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా, ఈ చొరవ తల్లి మరియు శిశు మరణాల రేటును తగ్గించడం, సమాజంలోని మహిళలకు సురక్షితమైన దాల్చడం, ప్రసవాలను నిర్ధారించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సందర్శనలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య స్థితిని అంచనా వేయడం, పోషకాహారం మరియు పరిశుభ్రతపై మార్గదర్శకత్వం అందించడం గర్భం ప్రసవం గురించి వారికి ఉన్న ఏవైనా నిర్దిష్ట ఆందోళనలు లేదా ప్రశ్నలను పరిష్కరించడం కూడా ఉండవచ్చు అని ఆమె అన్నారు. ఈ వ్యక్తిగతీకరించిన విధానం మహిళలతో నమ్మకం మరియు సంబంధాన్ని పెంచుకోవడానికి సహాయ పడుతుందన్నారు గర్భిణీ స్త్రీలు సురక్షితమైన ఆరోగ్యకరమైన ప్రసవ ఎంపికలను ఎంచుకోవడానికి అధికారం పొందారని భావించే సహాయక వాతావరణాన్ని సృష్టించడం మొత్తం లక్ష్యం, చివరికి పినపాకలో మెరుగైన తల్లి శిశు ఆరోగ్య ఫలితాలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ సుష్మ, మెడికల్ ఆఫీసర్, ఆశాలు పాల్గొన్నారు.

# ఈ సంవత్సరం అన్ని పాఠశాలలో రిజల్ట్ 100% సాధించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి:**జిల్లాలోని అందరు మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మిస్ సిబ్బందితో కలెక్టరేట్ ఐ డాక్ హాల్ లో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం నాడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల హాజరు నమోదు చేసే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లో 100% నమోదు కావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడంలో అందరు ప్రధానోపాధ్యాయులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా విద్యార్థులందరికీ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం




అందించాలి మరియు మధ్యాహ్న భోజనం వంట గదిలో పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. మండల స్థాయిలో వికలాంగ విద్యార్థులకు విద్యను అందించే భవిత సెంటర్లలో కేజీబీవీ పాఠశాలల్లో సివిల్ వర్క్స్ ను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వయోజన విద్య ఉల్లాస్ ఓపెన్ స్కూల్ టాస్ అడ్మిషన్స్‌లో భాగంగా ఎంఈఓ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులలో అడ్మిషన్స్ పెంచవలెనని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ల సహాయంతో నిర్వహించుచున్న దీక్షం ఎక్స్ ఎల్ ప్రోగ్రాం లో భాగంగా ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు.పాఠశాలలో విద్యార్థులకు సప్లై అవుతున్న యూనిఫామ్, నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ ,వర్క్ బుక్స్ యొక్క ఆన్లైన్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కువ సంఖ్యలో పాఠశాలలను విజిట్ చేయని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు అందించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి రాజు, సివిల్ సప్లై డి ఎం తదితర అధికారులు పాల్గొన్నారు

# జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నారై మోహన్ చౌదరి సహకారంతో స్పోర్ట్స్ యూనిఫామ్ అందచేత

**మంగపేట:**జడ్పీహెచ్ఎస్ కమలాపురం పాఠశాల విద్యార్థులకు ఎన్నారై పడుచూరి మోహన్ చౌదరి జ్వాలా ట్రస్ట్ ద్వారా 20జతలు స్పోర్ట్స్ యూనిఫామ్ లు అందించారు. ఈ కార్యక్రమం లో జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ ద్వారా ఎన్నారై మోహన్ చౌదరి స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం సంతోషం అన్నారు. జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ మాట్లాడుతూ.. మా ఫ్రెండ్ చెప్పగానే స్పందించి మా ఊరు విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందించడం చాలా గొప్ప విషయం అని, పడుచూరి మోహన్ గారు మరెన్నో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... పడుచూరి మోహన్ చౌదరి





విదేశాలలో ఉన్నప్పటికీ సొంత రాష్ట్రము కానప్పటికి ఫ్రెండ్ మాట ను బట్టి కమలాపురం విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం చాల సంతోషం. ప్రభుత్వ పాఠశాల లు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం మాత్రమే కాకుండా పడుచూరి మోహన్ చౌదరి లాగా దాతలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు జ్వాల ట్రస్ట్ వారిచే స్పోర్ట్స్ యూనిఫామ్ అందించారు. విద్యార్థులు జ్వాలా ట్రస్ట్ వారికి పడుచూరి మోహన్ చౌదరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, ఉపాధ్యాయులు ప్రసాద్, నర్సింహా రావు, రాజేశ్వర్ రావు, వేణుమాధవ్ రెడ్డి, రమేష్, బులక్ష్మి, మౌలాలి, జ్వాలా ట్రస్ట్ సభ్యులు సమ్మారావు అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యి తో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలా ఏదైనా సరే నెయ్యి లేకుండా తినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు.అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు.రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణలు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు.ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

# బూడిద గుమ్మడికాయలను అంత తేలిగ్గా తీసిపారేయకండి.. వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!




గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.బరువు తగ్గేందుకు..బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.జీర్ణ వ్యవస్థకు..బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.మానసిక ఆరోగ్యానికి..బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

# తలకాయ కూరను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలిస్తే.. వెంటనే తినడం ప్రారంభిస్తారు..!

ఆదివారం వచ్చిందంటే చాలు.. చాలా మంది నాన్ వెజ్ తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే కొందరు చికెన్ తింటే కొందరు మటన్ లేదా చేపలు, రొయ్యలు తింటారు. అయితే మటన్ తినే చాలా మందికి ఇష్టమైన వంటల్లో తలకాయ కూర కూడా ఒకటి. సరిగ్గా వండాలే కానీ తలకాయ కూర ఎంతో టేస్టీగా ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో లభించే తలకాయ కూర అంటే చాలా మంది లొట్టలేసుకుంటూ తింటారు. అయితే కూరను తినడం వరకు బాగానే ఉంటుంది. కానీ దీంతో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అన్న వివరాలు చాలా మందికి తెలియవు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం మేక తలకాయ కూరను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. అలాగే ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. 100 గ్రాముల తలకాయ కూరను తింటే సుమారుగా 200 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 30 గ్రాములు, కొవ్వులు 20 గ్రాములు లభిస్తాయి.పోషకాలు అధికం..తలకాయ కూరలో అనేక విటమిన్లు, మినరల్స్ సైతం ఉంటాయి. విటమిన్లు బి12, బి2, బి3, బి6, సి, ఎ, ఇ, కె లతోపాటు జింక్, ఐరన్, ఫాస్ఫరస్, సెలీనియం, కాపర్, పొటాషియం, మెగ్నిషియం, క్యాల్షియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల తలకాయ కూరను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. శరీరానికి పోషణ లభిస్తుంది. ఈ కూరను తినడం వల్ల ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రోటీన్ల వల్ల కండరాల నిర్మాణం జరుగుతుంది. కండరాలకు మరమ్మత్తులు నిర్వహించబడతాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కండరాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. శక్తి లభిస్తుంది. ఎక్కువ సేపు పని చేయగలుగుతారు. నీరసం, అలసట అనేవి రావు.ఎముకల ఆరోగ్యానికి..మేక తలకాయ కూరలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది.

# అడ్డతీగల సొసైటీ చైర్మన్ గ హరిబాబు బాధ్యతలు స్వీకరణ



**అడ్డతీగల .** అడ్డతీగల సొసైటీ చైర్మన్ గా బూర్ల హరిబాబు బాధ్యత లు స్వీకరించారు. రైతులకు ఆర్థికంగా ఆదుకునేలా సదుపాయం కల్పిస్తూ వ్యవసాయపరంగా అభివృద్ధి సాధించేలా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హరిబాబు అన్నారు. రైతుల సభ్యత్వాలు పెంచి అడ్డతీగల సొసైటీని ఉన్నంత గా తీర్చి దిద్దడాన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి పార్టీ నాయకులు. కార్యకర్తలు. రైతులు పాల్గొనడం జరిగింది.

# అడ్డతీగల: ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన



**అడ్డతీగల :** అడ్డతీగల మండలం తిమ్మాపురం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయిల్ ఫామ్ తోటలు విస్తీర్ణం పెంచేందుకు కృషి జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దాపురం ఆయిల్ ఫామ్ కంపెనీ. డీజీఎం ప్రకాష్ అన్నారు. ప్రభుత్వ ద్వారా రైతులకు డ్రిప్స్ ఇరిగేషన్ ఎరువులు సబ్జెక్టులపై ఇవ్వడమే కాక ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కలను సరఫరా చేస్తామన్నారు.

# రాజువొమ్మంగి : ఆడుకోవడానికి భోజనానికి మాత్రమే స్కూల్



**రాజవొమ్మంగి :** రాజవొమ్మంగి మండలం అనంతగిరి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలకు రెగ్యులర్ టీచర్లను నియమించాలని గ్రామస్తులు ధర్నాకి దిగారు. 30.35 మంది పిల్లలు ఉన్నా సరే ఇద్దరు టీచర్లు కూడా లేరు. రెండున్నర ఏళ్లుగా కేవలం ఒకే సి ఆర్ టి టీచర్ తోనే నడుస్తుంది ఆగ్రహం వ్యక్తం చేశారు. రోలింగ్ ఎమ్మెల్యే. మిరియాల శిరీష దేవి సంత గ్రామంలోనే ఈ దుస్థితి నెలకొన్నది. తమ పిల్లలను బడికి కేవలం ఆడుకోవడానికి మాత్రమే. వెళ్తున్నారని చదువు నేర్చుకోవడానికి కాదని ఊర్లో గ్రామస్తులు వ్యక్తం చేశారు తక్షణమే స్కూల్ టీచర్ ని బదిలీపై నియమించాలని గ్రామస్తులు కోరడమైనది.

# అల్లూరి: ఎల్లవరం గవర్నమెంట్ హాస్పటల్లో పనిచేయని ఫ్యాన్లు



**అడ్డతీగల :** అల్లూరి. అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ పంచాయతీలో గల గవర్నమెంట్ హాస్పిటల్ నందు పనిచేయని ఫ్యాన్లు ఉన్నాయి. హాస్పిటల్ కి ఎంతోమంది పేషెంట్లు వస్తున్నారు ఇబ్బంది పడుతున్నారు ఆ ఫ్యామిలీ పట్టించుకునే వారు లేరు తక్షణమే ఆ ఫ్యాన్లని రిపేర్ చేయాలని పేషెంట్లు కోరడమైనది

# సచివాలయ సిబ్బందికి అభినందనలు



**ఏలూరు జిల్లా** :లింగపాలెం మండలం రంగాపురం గ్రామం లో ఈరోజు జరిగిన సచివాలయ సిబ్బంది పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ముసునూరి రాము గారు వివరాల్లోకెళ్తే గత కొంతకాలంగా సచివాలయం లో పనిచేసే సిబ్బంది ఇటీవల జరిగిన బదిలీల్లో వేరువేరు గ్రామాల్లోకి వెళ్లడం జరిగింది అలాగే వాళ్ల స్థానంలో కొత్త సిబ్బందిని నియమించడం జరిగింది. పాత%శ్రీ% సిబ్బందికి వాళ్లు చేసిన సేవలకు వాళ్లతో ఉన్న అనుబంధాన్ని ముసునూరి రాము గారు చక్కగా వివరించారు వాళ్లకు వీడ్కోలు పలుకుతూ ఎక్కడున్నా మంచిగా పని చేసుకోవాలని చెప్పారు అలాగే కొత్త సిబ్బందిని పరిచయం చేసుకుని గ్రామాల్లో అవసరమైన అన్ని సదుపాయాలు ఇంకా మెరుగైన సౌకర్యాలుగా ఉంచే విధంగా నూతన సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు ప్రభుత్వం వచ్చే ప్రతి పథకం అర్హులైన అందరికీ సకాలంలో అందేలాగా చూడాలని వివరించారు ఈ కార్యక్రమం తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు ఓబిళ్ళనేని శేషగిరిరావు గారు సమన్వయంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు బొంతు సుబ్బారావు గారు, నీటి సంఘం సభ్యులు గంద్రాల భాస్కర రావు గారు , గంద్రాల శేఖర్ గారు, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అంగళ్ళు ఎన్టీఆర్ సర్కిల్లో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం పాల్గొన్న శెట్టి సీతారాం బాబు





**మదనపల్లి :**కురబల కోట మండలం లోని అంగళ్ళు ఎన్టీఆర్ సర్కిల్లో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం లో తెలుగు యువత అధ్యక్షులు సీతారాం బాబు పారిశుద్ధ కార్మికులతో పాటు పాల్గొన్నారు ఎన్టీఆర్ సర్కిల్ అంతా దుమ్ము ధూళితో నిండిపోయి చాలా అధ్వానంగా తయారయిందని కురుబల కోట ఎంపీడీవో గంగయ్యను సంప్రదించగా వెంటనే ఎంపీడీవో స్పందించి అక్కడ చిరున మట్టి దుమ్ము ధూళిని శుభ్రం చేయించాలని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజలందరూ అర్జీ ఇవ్వడం జరిగిందని వెంటనే స్పందించిన ఎంపీడీవో వెంటనే శుభ్రం చేయిస్తామని మాటిచ్చారు అలాగే అంగళ్లు పంచాయతీలోని ఆర్&బి కాలనీలో వాటర్ పైప్ లైన్ పగిలి పోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతుంటే వెంటనే వెంటనే డ్యామేజ్ అయిన పైప్ లైన్ ను క్లీన్ చేపించి కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా చేస్తామని ఈ సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది

# నేటి ఆటలతోనే రేపటి ఆరోగ్య భాగ్యాలు

మైదాన ఆటలు పిల్లలు, యువతకు మాత్రమే కాదని, పెద్దలు కూడా ఆడుతూ మన ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. "ఆరోగ్యకర దేహంలో చురుకైన మెదడు (సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ)" ఉంటుందని మనం తెలుసుకోవాలి. ఏ పని సజావుగా, విజయవంతంగా పూర్తి చేయాలన్నా మనకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలి. ఆరోగ్య పరిరక్షణకు అనునిత్యం కొంత సమయం కేటాయించాలి, ఆరోగ్యంగా ఉన్నపుడుదాని విలువ తెలియదు. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం విలువ అవగతం అవుతుంది. ఆరోగ్యానికి తప్పనిసరిగా అరగంట నుండి గంట సమయం కేటాయిస్తే ఆరోగ్య దేవత మన శరీరంలో కొలువు ఉంటుంది. ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెరిగి మానసిక చురుకుదనం కలుగుతుంది.

**ఆటలతో బహుళ ప్రయోజనాలు:**

ఆటలతో ఆనందం కలగడమే కాకుండా శారీరక, మానసిక వికాసం కలిగి శ్రేయస్సుకు దోహదపడుతుంది. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలన్నా, సమస్యలకు పరిష్కార నిర్ణయాలు తీసుకోవాలన్నా, జట్టు స్ఫూర్తి అనుభవంలోకి రావాలన్నా, సృజనాత్మక ఆలోచనలు అంకురించాలన్నా, జీవితం ఆనందమయం కావాలన్నా మైదాన ఆటలను ఆశ్రయించాలని నిపుణులు పేర్కొంటున్నారు. మన శరీరంలో ఆటలకు సంబంధించిన జన్యువులు ఉంటాయని, ఆటలు ఆడినవారిలో ఇవి చురుకుగా ఉంటూ మెదడు చురుదనాన్ని పెంచుతాయని శాస్త్ర పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిత్యం ఆటలు ఆడే వ్యక్తులు స్మార్ట్‌గా, స్ట్రాంగ్‌గా, హాపీగా ఉంటారని వెల్లడైంది. ఆటలు ఆడే పిల్లలు, యువత, పెద్దల్లో సహితం చురుకైన మెదడు, ఆలోచనా శక్తి పెరగడం, మానసిక శారీరక ఒత్తిడి తగ్గడం, జట్టుగా సమన్వయంతో పని చేసే అలవాటు కావడం, ఆత్మ విశ్వాసం పెరగడం, ప్రాబ్లమ్-సాల్వింగ్ స్కిల్స్ పెరగడం, విలక్షణ ఆలోచనలకు బీజాలు పడడం, ఓపిక పెరగడం, అనుకోని మార్పులను ఆకళింపు చేసుకొని ముందుకు సాగడం, శారీరక దృఢత్వం పెరిగి అన్ని ప్రతికూల వాతావరణాలను తట్టుకునే శక్తి పెరగడం, సామాజిక మానవీయ సంబంధాలు పెరగడం, నూతన మిత్రులు పెరగడం, ఉపశమనం కలగడం, విశ్రాంతి కలగడం, రీచార్జ్ కావడం లాంటి అనేక ప్రయోజనాలు పెద్దలు ఆటల్లో పాల్గొనడం వల్ల తమలోని బాల్యం నిద్ర లేస్తుంది, అమితానందాన్ని బహుకరిస్తుంది. సంతోషాల మూటలను బహుకరిస్తుంది క్రీడా మైదానం. వయస్సును మరిచి మనందరం ఆటలను మనం అలవాటు చేసుకోవాలి. మన ఆరోగ్య పరిరక్షణకు మనమే ఆటపాటల్లో పాల్గొనాలి. మైదాన ఆటలు, సైక్లింగ్, వ్యాయామాలు, యోగా లాంటి అంశాలకు తగిన సమయాన్ని కేటాయిస్తూ, రేపటి మన ఆరోగ్యానికి నేడు పెట్టుబడి పెడదాం,ఆయురారోగ్యాలు, ఆనందమయ క్షణాలను ఆస్వాదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# తాడిపత్రిలో ఘనంగా వీకే ఆదినారాయణ 28వ వర్ధంతి

**తాడిపత్రి :**స్వాతంత్ర సమరయోధుడు అనం తపురం జిల్లా భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ మూల స్తంభం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేదల కోసం శ్రమించినటువంటి శ్రామికుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా ఈరోజు సిపిఐ పార్టీ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మండల కేంద్రంలోని రంగప్ప కాలనీ లో ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య మాట్లాడుతూ తాడపత్రి నియోజకవర్గం లోని యాడికి మండలం చీమలవాగుపల్లి గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించినటువంటి వి.కే ఆదినారాయణ రెడ్డి నిరంతరం పేద ప్రజల కూలి డబ్బులు కోసం పోరాటాలు చేస్తూ భూస్వాములకు ఎదురు తిరిగి పోరాటాలు నిర్వహించి నటువంటి ఆయన కరువు ప్రాంతం అయినటువంటి రాయల సీమకు కృష్ణా జలాలు మళ్లించాలని ఉద్దేశంతో ఆనాడు అనేక రూపాలలో ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహించి ఇది సాధ్యమా అని అనుకున్న ప్రభుత్వాలు గానీ మేధావులుగాని ఆశ్చర్యపోయేలా ఈనాడు కృష్ణా జలాలు రాయలసీమకు వస్తున్నాయంటే వి.కే ఆలోచన విధానమే ఇందుకు మూలం ఇలాంటి మహానుభావుని వర్ధంతి వేడుకలను మేము జరుపుకోవడం జరిగినది ఈయన స్ఫూర్తితో వి.కే ఆశయాలు కొనసాగించాలని ఉద్దేశంతో తాడిపత్రి ప్రాంతంలోని ప్రతి ఒక్కరు కూడా ఆలోచన చేసి ముందుకు అడుగేయాలని భారత కమ్యూనిస్టు పార్టీగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తాడపత్రి మండల కార్యదర్శి ఏ నాగ రంగయ్య, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు,



సిపిఐ పార్టీ తాడిపత్రి మండల సహాయ కార్యదర్శి ఏ .నారాయణరెడ్డి, మండల నాయకులు వీరప్ప కృష్ణమాచారి, లోకు, నాగార్జున, బందు ,తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో ఎస్సీలకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలి సాకే హరి

**అనంతపురం :**మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను సాకే హరి కోరారు.శుక్రవారం నగరంలోని ఆర్%డ%బి అతిథి గృహంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారిని కలసి రాజ్యాంగబద్ధంగా ఎస్సీలకు కేటాయించిన 15శాతం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 7సీట్లు కేటాయించాలని కోరుతూ సాకే హరి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీగా 36 స్థానాలు ఉన్నప్పుడు ఎస్సీలకు మూడు స్థానాలు కేటాయించగా 2005లో కార్పొరేషన్ గా అభివృద్ధి చెంది 50 డివిజన్లుగా ఏర్పడినప్పటికీ అదే మూడు స్థానాలను కేటాయించడం



అన్యాయమన్నారు.ఎస్సీలకు రిజర్వేషన్ సక్రమం గా అమలు చేయకపోవడంతో రాజకీయంగా ఎంతో వెనక బడిపోయామన్నారు.5 లక్షల జనాభాలో అధిక శాతం ఎస్సీలున్నప్పటికీ మేయర్,డిప్యూటీ మేయర్ పదవులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు భాగంగా 50 స్థానాల్లో గాను ఏడు ఎస్సీలకు కేటాయించి తీరాల్సిందేనని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలుచేస్తామన్నారు.కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇర్ఫాన్. రామకృష్ణ,రాకెట్ల సూర్యనారాయణ. నాగరాజు.నరసింహులు.గణేష్ పాల్గొన్నారు.

# కుటుంబ పెద్దలా ఆదుకున్న ప్రజానేత, ఆపద్బంధు, కళ్యాణదుర్గం శ్యాసన సభా సభ్యులు అమిలినేని సురేంద్రబాబు కు కృత్ఙతాభినందనలు

**అనంతపురం :**నా సోదరుడు కళ్యాణదుర్గం బిగ్ టివి రిపోర్టర్ అందరికీ సుపరిచితుడు వై ఎం డి ఇషాక్ అధిక రక్తపోటు కారణంగా అశ్వస్థతకు గురికావాడంతో అనంతపురం జిల్లాకేంద్రంలోని రాంనగర్ లో గల తిరుమల హాస్పిటల్ లో చేర్పడం జరిగింది,మనకంటే ముందుగా అమిలినేని సేన మనకోసం హాస్పిటల్ దగ్గర వేచియుండి వైద్యులతో సంభాషించి మెరుగైన వైద్యం చేయాలనీ ఎమ్మెల్యే ఆదేశంగా చెప్పడం జరిగిందని ఏడాది సుపరిపాలనలో భాగంగా ఎన్నో కార్యక్రమాల్లో ఉన్న మన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే తన కార్యక్రమాలను రద్దు చేసుకుని, తానే స్వయంగా తిరుమల హాస్పిటల్ ను సందర్శించి నా సోదరుణ్ణి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్నిచ్చారు, అదే క్రమంలో హాస్పిటల్ డాక్టరుతో మాట్లాడి జరిగిన ప్రమాదం ఏంటి, చేయాల్సిన చికిత్స ఏంటి, అని అడిగి మరీతెలుసుకున్నారు, దానికయ్యే ఖర్చు మొత్తం తానే స్వయంగా భరిస్తానని మీరు కేవలం మెరుగైన వైద్యం పైనే దృష్టి సారించాలని సకల సౌకర్యాలు గల వైద్యం, మంచి మందులు అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని ఆదేశించారు అలాగే నా సోదరుని పిల్లల్ని దగ్గరకు తీసుకుని మీకు నేనున్నాను అనే భరోసాతో పాటు మనో ధైర్యాన్ని అందించారు.ఉన్నఫళంగా వచ్చిన జబ్బులకు ఖరీదైన వైద్యం చేయించుకోలేని మాలాంటి మధ్యతరగతి జీవితాలకు ఇలాంటి ఖచ్చితమైన భరోసా ఇచ్చే నాయకుల పాలనలో మేము ఉండడం నిజంగా మేము చేసుకున్న పుణ్యమే అనుకోవాలి.ఏది ఏమైనా అపర దానకర్ణుడు అని అందరూ అంటుంటే విన్నానే తప్ప ఈ రోజు నిజంగా చూసాను అమిలినేని సురేంద్రబాబు మీరు చేసిన ఈ సాయం జీవితాంతం మరువలేనిదని మీరు ఇవాళ నిలిపింది ఒక ప్రాణం కాదు,ఒక కుటుంబ యొక్క ప్రాణం,మీరిచ్చిన భరోసా మరువలేనిది, మరువరానిది ధన్యవాదములుఆ భగవంతుడి కృపాకటాక్షం, చల్లని ఆశీస్సులు ఎల్లవేళలా మీపై, మీ కుటుంబంపై ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు



# కూటమి ప్రభుత్వంలో వేగవంతంగా అనంతపురం అభివృద్ధి

**అనంతపురం :**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగురు నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన టి.సి.వరుణ్ డంపింగ్ యార్డ్ లో బయోమైనింగ్ ప్రారంభోత్సవంలో మంత్రి నారాయణఅర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ అహుడా చైర్మన్ టీ.సీ.వరుణ్ మంత్రి నారాయణ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్లు కాలువల నిర్మాణం శిలాఫలం ఆవిష్కరణలో పాల్గొన్న అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ డంపింగ్ యార్డ్ తరలింపు అనంతపురం ప్రజల చిరకాల వాంఛని గత వైసిపి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ తరలింపు హామీని నెరవేర్చలేదని కూటమి ప్రభుత్వం అనంతపురం ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తోందని అనంత నగర



అభివృద్ధి మరింత వేగవంతం కానుందని అందుకు అన్ని విధాల సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఇంచార్జ్ మంత్రి టీ.జి.భరత్ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకు కృతజ్ఞతలుతెలియజేశారు త్వరలోనే పింక్ టాయిలెట్లు నిర్మాణంచేస్తామని అహుడ అభివృద్ధి గురించి మంత్రి నారాయణను హోటల్ మాసినేని గ్రాండ్ లో వివరించిన అహుడ చైర్మన్ టీ.సి.వరుణ్ వెల్డన్ టి.సి.వరుణ్ అంటూ మంత్రి నారాయణ ప్రశంసఈ కార్యక్రమంలో జనసేన నగర, జిల్లా కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన మీనాక్షి నాయుడు

**ఆదోని :** ఆదోని మండలం లో వివిధ గ్రామ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు చేతుల మీదుగా ఆదోని ప్రజలకు 37 మంది లబ్ధిదారులకు సుమారు 17 లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదోని ప్రజలకు అందించడం జరిగింది నిత్యం ఆదోనికి ఆదోని ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ప్రైవేట్ హాస్పిటల్లో ఖర్చు అయిన డబ్బులను అన్ని బిల్లు తమకు సమర్పిస్తే వాటిని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధి నుండి ఖర్చైనా మొత్తంలో కొంత డబ్బులు తిరిగి ఇప్పిచ్చేందుకు కృషి చేస్తామని నిరంతరం ఆదోని ప్రజల మీద ప్రేమతో పంపించిన ప్రతి ఒక్క అప్లికేషన్ వెంటనే చెక్కుల రూపంలో అందించేందుకు కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ఆదోని ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరూ కూడా చంద్రబాబు నాయుడు



ఆశీస్సులు ఉండేలా ప్రార్థనలు చేయాలని ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు తెలిపారులిమరియు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్న, రాష్ట్ర కురువ కార్పరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప!ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రామస్వామి, రంగన్న, రంగస్వామి నాయుడు, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, వెంకటేష్, అంజి, అప్సర్ భాష, అల్తాఫ్, జాఫర్, అయ్యన్న, విరుపాక్షి, విజయ్, లక్ష్మన్న, కృష్ణారెడ్డి, ఈరన్న, రవి, బసన్న, వలి భాష,జయరాజు,అన్వర్ భాష, వెంకటేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకట్ చౌదరి పాల్గొన్నారు

శనివారం,
జూలై 19, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు మేయర్ సూచన**
**వర్ష ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి**
**అధికారులకు మేయర్ ఆదేశం.**



హైదరాబాద్ :భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన సాయం కోసం జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్ 040బి21111111 నంబర్ కు కాల్ చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.గురువారం సాయంత్రం మొదలైన వర్షం గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కురిసింది. ఈ నేపథ్యంలో మేయర్ విజయలక్ష్మి గురువారం నగరవాసులను అప్రమత్తం చేయడంతోపాటు, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు ఉన్నాయని, అత్యవసరమైతేనే బయటకు రావాలని లేదంటే ఇంటికే పరిమితం కావాలని సూచించారు. నగరవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మాన్‌సూన్ ఎమర్జెన్సీ, హైడ్రా బృందాలు ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆమె ఆదేశించారు.రోడ్డు పై నిలిచిన నీటి లో వృద్ధులు, పిల్లలను అదే విధంగా నాలా వద్దకు వెళ్లకుండా చూడాలని కోరారు.మ్యాన్ హోల్స్ ఓపెన్ చేయ వద్దని మేయర్ నగర్ వాసులను కోరారు.అపద సమయంలో జి హెచ్ ఎం సి హెల్ప్ నంబర్ గాని హైడ్రా హెల్ప్ నంబర్ 90001 13667 కు సంప్రదించాలనిమేయర్ కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి


**హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్**






హైదరాబాద్: నగరంలో భారీ వర్షానికి రోడ్లపై నీరు చేరడంతో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. బేగంపేట ప్రధాన రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సికింద్రాబాద్ సమీపంలోని పైగా కాలనీ నీట మునిగింది. పలు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. సమాచారం అందుకున్న డీఆర్ఎఫ్, హైడ్రా, అగ్నిమాపక, ట్రాఫిక్ సిబ్బంది బోట్ల సాయంతో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు కొండాపూర్ పరిధిలోని ఖానామెట్‌లోనూ పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌జామ్ కావడంతో రద్దీని క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డిహైదరాబాద్‌లో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు..హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షానికి హుస్సేన్‌సాగర్‌కు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 514 అడుగులు కాగా.. ప్రస్తుతం వరద నీరు 513 అడుగులకు చేరింది.

# మహారాష్ట్ర సీఎం సలహాదారుగా వెదిరె శ్రీరామ్



హైదరాబాద్: మహారాష్ట్ర సీఎం జలవనరుల సలహాదారుగా ఆ రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ్ వెదిరెను నియమించింది. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047తో దీర్ఘకాలిక జలవిధానంపై ఫోకస్ పెట్టింది. అందులోభాగంగా నదుల అనుసంధాన ప్రాజెక్టుల కోసం సమగ్ర దీర్ఘకాలిక విధానాన్ని సిద్ధం చేయడానికి, నీటి సంరక్షణ, భూగర్భజలాల నిర్వహణ, తాగునీటి సరఫరా పథకాలకు ప్రణాళికలు రూపొందించడానికి శ్రీరామ్‌ను నియమించారు. శ్రీరామ్ నీటి నిర్వహణ, విధానాలు, పునర్వినియోగ వ్యూహాలలోని వివిధ అంశాలలో సంస్కరణలు, అమలు వ్యూహాలను సిఫార్సు చేయనున్నారు. అలాగే.. సాగునీటి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మైనర్ జలవనరులను ప్రోత్సహించడంపై ఫోకస్ చేయనున్నారు.డేటా, ఆధారిత పాలనల రూపకల్పన..నీటి నిర్వహణ కోసం శాటిలైట్ చిత్రాలు, భూగర్భజల డేటాబేస్‌లు, ఐఓటీ ఆధారిత సెన్సార్‌లను ఉపయోగించడం, నీటి వనరుల కోసం రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడాన్ని శ్రీరామ్‌కు బాధ్యతలు అప్పగించనున్నారు. మిత్ర, మహారాష్ట్ర జలవనరుల నియంత్రణ సంస్థ, మహారాష్ట్ర రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్‌తో సమన్వయం చేయనున్నారు. కేంద్ర జల సంఘం, జల శక్తి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, జాతీయ జల మిషన్, అంతర్-పార్టీ/రాష్ట్ర వివాదాల యంత్రాంగాలతో సమన్వయం చేసుకోనున్నారు. జలవనరులు, మట్టి, నీటి సంరక్షణ, తాగునీరు, పారిశుధ్యం, పర్యావరణం, రెవెన్యూ, వ్యవసాయం వంటి విభాగాలతో సహకరిస్తూనే రాష్ట్రంలో మెరుగైన నీటి వనరుల దిశగా ముఖ్యమంత్రికి సలహాలు ఇవ్వనున్నారు.అమెరికా నుంచి ఇండియాకు..శ్రీరామ్ వెదిరె పారిశ్రామికవేత్త, కాలమిస్ట్, సంగీత చరిత్రకారుడు. ఆయన ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి 1987లో ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని, ఆ తర్వాత మార్కెటింగ్‌లో స్పెషలైజేషన్‌తో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన కేంద్ర జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన మంత్రిత్వ శాఖకు సలహాదారుగా పనిచేశారు. ఆయన అమెరికాలోని ఓ కంపెనీలో 15 ఏళ్లపాటు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2009లో భారత్‌కు తిరిగివచ్చారు. నీటి పారుదలపై అనేక రచనలు చేశారు. కేంద్ర జల వనరుల మంత్రిత్వశాఖ సలహాదారుగా విధులు నిర్వర్తించారు. అలాగే నదుల అనుసంధానంపై ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీలో సభ్యుడిగానూ పనిచేశారు. అలాగే రాజస్థాన్ రివర్ బోర్డు చైర్మన్‌గానూ బాధ్యతల్లో కొనసాగారు.

# గురుకులాల్లో ఏం జరిగినా బాధ్యత మీదే..

**అధికారులకు మంత్రి పొన్నం వార్నింగ్**



హైదరాబాద్ః ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ తదితర సంఘటనలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులపై సీరియస్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 327 బీసీ గురుకులాల ప్రిన్సిపాల్ లు, ఆర్సీఓలు, గురుకుల సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్ లతో పాటు ఇతర అధికారులతో మంత్రి జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటనలు బాధాకరమని మంత్రి పొన్నం ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్సీఓలు విధిగా గురుకులాలు తనిఖీలు చేయాలని ఆదేశాలిచ్చారు. ప్రిన్సిపాల్‌లు, టీచర్‌లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గురుకులాల్లో ఏదైనా సంఘటన జరిగినప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీపడొద్దు.. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు పోషకాలతో పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో శుభ్రత పాటించాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గురుకులాల్లో ఏ సంఘటన జరిగినా అధికారులదే బాధ్యత అని వార్నింగ్ ఇచ్చారు.

# మహిళా అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం**
**ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నాం**
**మంత్రి కొండా సురేఖ**



వరంగల్ : మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా దేవాలయాలకు భక్తులు రావడం వల్ల దేవాదాయ శాఖకు రూ.176 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని మంచి ఆశయంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపులు నిర్వహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలు ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ధి కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సదుద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని శిల్పారామం లో వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించి మహిళా శక్తి బజారును ఏర్పాటు చేయించినట్లు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంతం అయ్యేలా కట్టిస్తున్నామని, ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఒక్కొక్క ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ఐదు కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్య అందించడంతోపాటు విద్యార్థులకు గతంలో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలు కూడా ప్రభుత్వం చెల్లిస్తూ పాఠశాల ప్రారంభమైన రోజే విద్యార్థులకు యూనిఫాములు టెక్స్ట్ నోట్ బుక్కులు అందించడం జరిగిందన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి మహిళలను శిక్షణ ఇప్పించి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ పొంది ధూప నైవేద్యం అగర్బత్తుల తయారీ ద్వారా, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకల సప్లై చేసే కాంట్రాక్టులను కూడా పొదుపు సంఘ మహిళలకు కట్టబెడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యచరణలు అమలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ అద్దె బస్సులు కుట్టుమిషన్లు, పెట్రోల్ పంపులు ఎంటర్ప్రైజెస్, పాడి గేదెలు పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను జిల్లాలో మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసిపి శుభం, డిసిఎస్ ఓ కిష్టయ్య, అదనపు కమిషనర్ జోనా, కార్పొరేటర్లు మహమ్మద్ ఫురా?న్, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు చందన, మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ పోశాల పద్మ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మెప్మా రజిత, టీఎంసీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ది ఫామ్ హౌస్ పాలన.. సీఎం రేవంత్‌ది ప్రజా పాలన

**చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?**
**ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో.. బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా?**
**సీఎం రేవంత్‌తో ముఖాముఖి రావాలంటే కేసీఆర్ కి భయం**
**అందుకే అసెంబ్లీ కి కేసీఆర్ రావడం లేదు**
**జై తెలంగాణ అని రేవంత్ ఎందుకు అనడం లేదని అడుగుతున్నారు..**
**ముందు మీ పార్టీ పేరులో తెలంగాణ అనే పదం ఎందుకు తీసేశారో చేప్పాలి**
**తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




హైదరాబాద్ : చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని, ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లోనే ఉంటున్నారని, మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సెటైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు.రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టుకోవాల్సిన అవసరం మాకేంటి? రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటుంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మాములు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు అంటూ జగ్గారెడ్డి వ్యాఖ్యనించారు.

# ఘనంగా కేశవ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ః విద్యా సంస్కృత ఔన్నత్యానికి కట్టుబడి ఉన్న సంస్థ కేశవ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ 85 ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం గొప్ప విషయమని శుక్రవారం రాత్రి నారాయణగూడ లో కేశవ మెమోరియల్ విద్యా సంస్థల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అతిథులు అన్నారు. ఈ విద్యా సంస్థ ధార్మికతను కట్టుబడి జ్ఞానం క్రమశిక్షణ సేవ యొక్క విలువలను నిలబెట్టుకోవడం తద్వారా తరతరాలకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విద్యార్థులతో విజ్ఞానానికి సంబంధించిన విషయాలు చర్చించి వారితో కొంత సమయము విజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నావళి కొత్త విషయాల గురించి విద్యార్థులతో చర్చించారు.. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలేజీలో చదువుకునే అవకాశం రావడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం అని కాలేజీ యొక్క విశిష్టత గురించి గొప్పగా తెలియజేశారు. కేశవ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ 85 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విద్యారంగం NCC, క్రీడలు ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవా రంగంలో అత్యుత్తమ విజయాలను పొందిన విద్యార్థులకు బంగారు పథకాలను అతిథులు అందజేశారు. అదేవిధంగా కేశవ మెమోరియల్ ఎడ్యుకేషన్ లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమంలో జస్టిస్ నరసింహారెడ్డి, నరసింహా రావు, డాక్టర్ ఏవి సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శాంతి , పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# నిధులు మావి... జల్సాలు మీవా?

**బిజెపికి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరండి**
**జనగాం బీజేపీ కార్యకర్తల 'వర్క్ షాప్' లో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణపై దిశానిర్దేశం**



జనగాంః రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్ట్ చేస్తూ గ్రామాల్లో అభివృద్ధిని కుంటుపడేశాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందులో బలంగా "నిధులు మావి.. జల్సాలు మీవా?"అనే నినాదంతో జనగాం జిల్లాలో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశమిచ్చారు. ఈసారి ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వండి" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యాచరణలో భాగంగా జనగాంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకులతో నిర్వహించిన 'వర్క్ షాప్'లో బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాలు, మండలాల పరిధిలో విస్తృతంగా పర్యటించడంతోపాటు స్థానిక ప్రజల మనసులో నిలిచేలా గొప్ప గొప్ప పనులు చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు. నిత్యం ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని చెప్పారు.

# కరణ్ స్థానంలో సుదర్శన్

**బెకెన్‌హామ్:** ప్రతిష్టాత్మక అండర్సన్–టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ మధ్య రసవత్తర పోరు జరుగుతున్నది. ముగిసిన మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ 2–1 ఆధిక్యంలో కొనసాగుతున్నది. మిగిలిన రెండు టెస్టుల్లో ఎలాగైనా గెలిచి సిరీస్ దక్కించుకోవాలన్న పట్టుదలతో టీమ్‌ఇండియా ఉన్నది. ఈనెల 23 నుంచి ఓల్డ్‌ట్రాఫోర్డ్ వేదికగా మొదలయ్యే నాలుగో టెస్టు కోసం ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. మాంచెస్టర్‌లో మొదలయ్యే నాల్గో టెస్టులో తుది కూర్పుపై విశ్లేషణలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఎనిమిదేండ్ల తర్వాత తిరిగి జాతీయ జట్టులోకి వచ్చిన సీనియర్ బ్యాటర్ కరణ్‌నాయర్‌పై అందరి దృష్టి నెలకొన్నది. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ రాణిస్తాడనుకున్న నాయర్ వరుసగా విఫలమవుతున్నాడు. ఈ నేపథ్యంలో నాయర్‌ను తప్పిస్తూ యువ క్రికెటర్ సాయి సుదర్శన్‌ను తీసుకోవాలన్న డిమాండ్ అందరి నుంచీ వినిపిస్తున్నది. దీనికి మాజీ క్రికెటర్ల వ్యాఖ్యలు కూడా మరింత బలం చేకూరుస్తున్నాయి. నాయర్ స్థానంలో సుదర్శన్ మినహా నాల్గో టెస్టుకు పెద్దగా మార్పులేమి ఆశించడం లేదు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడేది దాదాపు ఖరారు కాగా నితీశ్‌కుమార్, వాషింగ్టన్ సుందర్‌ను తిరిగి కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.నాయర్ అన్‌లక్కీ! మూడేండ్ల క్రితం డిసెంబర్ 2022లో కరణ్ చేసిన 'డియర్ క్రికెట్.. గివ్ మీ వన్ మోర్ చాన్స్' అంటూ సోషల్‌మీడియాలో చేసిన పోస్ట్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అంతకు ముందు ఆరేండ్ల కింద డిసెంబర్ 2016లో ఇదే ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ(303)తో కరణ్ నాయర్ కొత్త చరిత్ర లిఖించాడు. ఇంగ్లిష్ బౌలర్లను చీల్చిచెండాడుతూ పరుగుల వరద పారించాడు. గాయపడ్డ రహానే స్థానంలో జట్టులో చోటు దక్కించుకుని ట్రిపుల్ సెంచరీతో సత్తాచాటిన కరణ్‌ను దురదృష్టం నీడలా వెంటాడింది. ఎంతలా అంటే వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచినా.. మళ్లీ జాతీయ జట్టులోకి రావడానికి ఎనిమిదేండ్లు పట్టింది. దీని వెనుక అతని కఠోర శ్రమ దాగుంది. దేశవాళీ టోర్నీల్లో విదర్భ తరఫున టన్నుల కొద్ది పరుగులు సాధించిన ఈ 33 ఏండ్ల క్రికెటర్‌కు రీఎంట్రీ అసలు కలిసి రావడం లేదు. డియర్ క్రికెట్ గివ్ మీ చాన్స్ అన్న కరణ్‌కు అసలు ఈ క్రికెటర్‌ను ఎందుకు జట్టులోకి తీసుకున్నారన్న అపవాదును అతి త్వరలోనే మూటగట్టుకున్నాడు. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు టెస్టుల్లో నాయర్ 21.83 సగటుతో 131 పరుగులకే పరిమితమయ్యాడు.ఇందులో వరుసగా 0, 20, 31, 26, 40, 14 పరుగులతో ఘోరంగా నిరాశపరిచాడు. ఎనిమిదేండ్ల తర్వాత వచ్చిన తొలి పోరులోనే గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగి విమర్శల పాలయ్యాడు. లార్డ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నాయర్..బ్రెండన్ కార్స్ వేసిన ఇన్‌స్వింగ్ డెలివరీకి బలయ్యాడు. బంతిని సరిగ్గా అంచనా వేయని నాయర్ అప్పనంగా వికెట్ ఇచ్చుకున్నాడు. తద్వారా టీమ్‌ఇండియా వికెట్ల పతనానికి గేట్లు తెరుచుకున్నాయని ప్రముఖ వ్యాఖ్యాత రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఓవైపు టాపార్డర్‌లో జైస్వాల్, రాహుల్, కెప్టెన్ గిల్, రిషబ్ పంత్ పోటీపడీ సెంచరీలు చేస్తుంటే.. నాయర్ మాత్రం ఘోరంగా విఫలమవుతున్నాడు. నాయర్‌కు బదులుగా యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌కు మరో అవకాశమివ్వాలని మాజీ క్రికెటర్లు దీప్‌దాస్ గుప్తా, సంజయ్ మంజ్రేకర్ ఘంటాపథంగా చెబుతుంటే అనిల్ కుంబ్లే మాత్రం అతనికి మరో అవకాశమివ్వాలని మద్దతుగా నిలిచాడు. మొత్తంగా నాల్గో టెస్టులో నాయర్‌పై వేటు దాదాపు ఖాయం కాగా, సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్‌లో ఎవరికి బెర్తు దక్కుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.



# అంబానీ చేతికి మరో దిగ్గజ సంస్థ

## ఇక ఆ మార్కెట్‌లోనూ రిలయన్స్‌కు తిరుగులేనట్లే

**ముంబై, జూలై 18:** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో తన ఆధిపత్యాన్ని చాటుతూ.. దిగ్గజ సంస్థ కెల్వినేటర్‌ను రిలయన్స్ రిటైల్ కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా వినియోగదారులకు అసమానమైన విలువ, ఎంపికను అందించడం ద్వారా కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగం భవిష్యత్తును రూపొందించడంలో రిలయన్స్ రిటైల్ నిబద్ధతకు ఈ కొనుగోలు నిదర్శనంగా నిలిచింది. ఒక శతాబ్దానికి పైగా నమ్మకం, ఆవిష్కరణలకు పర్యాయపదంగా ఉన్న బ్రాండ్ కెల్వినేటర్, ప్రపంచవ్యాప్తంగా గృహ వినియోగం కోసం ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేషన్‌కు మార్గదర్శకత్వం వహించింది. భారతదేశంలో ఇది 1970, 80లలో "ది కూలెస్ట్ వన్" అనే చిరస్మరణీయ ట్యాగ్‌లైన్‌తో ఐకానిక్ హోదాను సాధించింది. దాని అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ పనితీరు, శాశ్వత నాణ్యత, అసాధారణ విలువకు ఇప్పటికీ మంచి ఆదరణ ఉంది.కెల్వినేటర్ గొప్ప ఆవిష్కరణల వారసత్వాన్ని రిలయన్స్ రిటైల్ విస్తారమైన, అసమానమైన రిటైల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించడం ద్వారా కంపెనీ గణనీయమైన వినియోగదారు విలువను అన్‌లాక్ చేయడానికి, భారతదేశం అంతటా వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం



గృహోపకరణాల మార్కెట్‌లో వృద్ధిని వేగవంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సినర్జీ ప్రతి భారతీయ గృహానికి అధిక–నాణ్యత, ప్రపంచవ్యాప్తంగా బెంచ్‌మార్క్ చేయబడిన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చేస్తుందనడంలో సందేహం లేదు." సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం, అర్థవంతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడం ద్వారా ప్రతి భారతీయుడి విభిన్న అవసరాలను తీర్చడ సాంకేతికత, అత్యుత్తమ పనితీరుమే మా లక్ష్యం" అని రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా ఎం అంబానీ అన్నారు. "కెల్వినేటర్ కొనుగోలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది, ఇది భారతీయ వినియోగదారులకు విశ్వసనీయ ప్రపంచ ఆవిష్కరణల సమర్పణను గణనీయంగా విస్తృతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. దీనికి మా సాటిలేని స్థాయి, సమగ్ర సేవా సామర్థ్యాలు, మార్కెట్–లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ శక్తివంతంగామద్దతులభిస్తుంది." అని అన్నారు.

# జియో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్

జియో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్

హైదరాబాద్, జూన్ 18, 2025: కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం ?349 తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు. కొత్త మొబైల్ పరికరాన్ని కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్యాక్ డిజిటల్ యుటిలిటీ, అనుభవాన్ని పెంచే లక్ష్యంతో శక్తివంతమైన ప్రయోజనాలను అందిస్తుందిఈ ప్రయోజనాలను ఒకే ఆఫర్‌లో అందించడం ద్వారా కొత్త వినియోగదారులకు డిజిటల్ అనుభవాన్ని సులభతరం చేయడం జియో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆఫర్ కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులు, బహుళ ప్లాట్‌ఫామ్‌లలో జియో అనుభవాన్ని అన్వేషించాలనుకునే వారికి విస్తృతంగా ప్రయోజనం చేకూర్చనుంది. తెలంగాణ, ఆంధ్ర పదేశ్ వ్యాప్తంగా ఉన్న జియో రిటైలర్లు, పార్టనర్ అవుట్‌లెట్‌ల వద్ద ఈ స్టార్టర్ ప్యాక్ అందుబాటులో ఉంటుంది.మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ విభాగాల్లో జియో ఆధిపత్యంఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్ (తెలంగాణ ఆంధ్రప్రదేశ్)లో జియో మరోసారి తన ఆధిపత్యాన్ని నిరూపించింది. ఏప్రిల్ 2025కి విడుదలైన నివేదిక ప్రకారం, జియో వైర్‌లెస్ మొబిలిటీ, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, 5ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగాలలో అద్భుతమైన సబ్‌స్క్రైబర్ వృద్ధిని చూపించింది.అత్యంత పోటీ ఉన్న వైర్‌లెస్




(మొబైల్) విభాగంలో, జియో ఏప్రిల్ 2025లో అత్యధిక నెట్ సబ్‌స్క్రైబర్ జోడింపుతో టాప్ లో నిలిచింది. %ు=ూ×% డేటా ప్రకారం, జియో 95,310 కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మార్చి 2025లో 3,17,76,074 ఉన్న మొత్తం వినియోగదారులను ఏప్రిల్ 2025లో 3,18,71,384కి పెంచింది. జియో ఫైబర్ లోనూ టెలికాం సర్కిల్‌లో జియో ముందంజలో ఉంది. ఏప్రిల్ 2025లోనే జియో ఫైబర్ 54,000కి పైగా కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మొత్తం వైర్డైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌ను సుమారు 1.66 మిలియన్లకు విస్తరించింది. వేగంగా విస్తరిస్తున్నవిభాగంలో, జియో ఎయిర్‌ఫైబర్ తెలుగు రాష్ట్రాలలో స్పష్టమైన మార్కెట్ లీడర్‌గా నిలిచింది. ఏప్రిల్ 2025 నాటికి జియో ఎయిర్‌ఫైబర్ దేశవ్యాప్తంగా 6.14 మిలియన్లకి పైగా సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. ఇందులో సింహ భాగం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉండటం గమనార్హం. సర్కిల్‌లో జియో ఎయిర్‌ఫైబర్ సబ్‌స్క్రైబర్ బేస్ జనవరి 2025లో 427,439 నుంచి ఏప్రిల్‌లో 523,000కి పెరిగి, ప్రాంతంలో 80%కి పైగా మార్కెట్ షేర్‌ను దక్కించుకుంది. ఈ వృద్ధికి జియో వేగవంతమైన 5%+% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలు, సరసమైన ధరలు, రూరల్, సెమీ–పట్టణ ప్రాంతాలలో ఫైబర్ కేబుల్స్ వేసే సమస్యలను అధిగమించి హై–స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించే సామర్థ్యం కారణమని చెప్పవచ్చు.

# ఆర్‌సీబీదే తప్పు చిన్నస్వామి


## ఘటనపై కర్నాటక ప్రభుత్వ నివేదిక వెల్లడి



**బెంగళూరు :** గత నెలలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) యాజమాన్యానిదే తప్పు అని కర్నాటక ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. జూన్ 3న ముగిసిన ఐపీఎల్–18 ఫైనల్‌లో 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఆర్‌సీబీ టైటిల్ గెలిచింది. కానీ ఆ జట్టు విజయోత్సవ పరేడ్‌కు సంబంధించి ఫార్మాట్ ప్రకారం అనుమతులు తీసుకోలేదని నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం.. ఆర్‌సీబీ యాజమాన్యం విక్టరీ పరేడ్ గురించి పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది తప్ప సరైన అనుమతులు తీసుకోలేదు. సాధారణంగా ఇలాంటి వేడుకలకు పోలీసుల నుంచి ఏడు రోజుల ముందు పర్మిషన్ తీసుకోవాలి. కానీ ఆర్‌సీబీ మాత్రం తమ విజయోత్సవ వేడుకలపై పోలీసులకు ఎలాంటి సమాచారమివ్వకుండానే జూన్ 4న ఉదయం స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లితో వీడియో చేయించడంతో ఈ కార్యక్రమానికి వచ్చేందుకు జనం ఎగబడ్డారు. చిన్నస్వామి సామర్థ్యం 35 వేలు మాత్రమే అయినప్పటికీ సుమారు 3 లక్షల మంది జనం రావడం తొక్కిసలాటకు కారణమైంది. నిర్వాహకులకు కార్యక్రమం గురించి సరైన ప్రణాళికలు లేకపోవడం, అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో వైఫల్యమే ఈ ఘటనకు కారణమని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. ఇదిలాఉండగా ఈ నివేదికపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్‌సీబీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి (సిద్ధరామయ్య), ఉప ముఖ్యమంత్రి (డీకే శివకుమార్) కూడా ప్రజలన రావాలని ఆహ్వానించారని.. కానీ ఇప్పుడు కోహ్లి, ఆర్‌సీబీ మీద నిందలు వేస్తున్నదని బీజేపీ నాయకుడు అరవింద్ బెల్లాడ్ విమర్శించారు. ఒకవేళ ఆర్‌సీబీ యాజమాన్యమే ఘటనకు కారణమయ్యుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు అధికారులను ఎందుకు సస్పెండ్ చేసిందని ఆయన ప్రశ్నించారు.

# టీసీఎస్‌లో భయం భయం. కొత్త పాలసీతో ఎంప్లాయీస్‌లో గుబులు

ముగిసిన 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ లేఆఫ్‌లు, డిమోషన్లపై పెరుగుతున్న ఆందోళనకేంద్రం జోక్యానికి ఉద్యోగ సంఘాల లేఖఆడుతూ పాడుతూ పని, ఆకర్షణీయ వేతనాలు, విలాసవంతమైన జీవితం. ఇదీ.. ఐటీ రంగంలో కొలువుల తీరు. అయితే నిన్నమొన్నటిదాకా ఇలా ఉండచ్చేమోగానీ.. ఇప్పుడు మాత్రం సీన్ రివర్సైంది. కొరవడిన ఉద్యోగ భద్రత, జీతాల్లో కోతలు, ఒత్తిడితో కూడిన జీవనం.ఇదీ.. ఐటీ రంగ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. సాంకేతిక మార్పులు, పెరుగుతున్న పోటీ, పడిపోతున్న ఆదాయం ఇలా.. ఎన్నెన్నో అంశాలు ఐటీ కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే టీసీఎస్ ఓ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఇప్పుడిది అటు ఉద్యోగుల్లో, ఇటు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.న్యూఢిల్లీ, జూలై 17: దేశీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తెచ్చిన కొత్త పాలసీ ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. గత నెల జూన్ 12న అమల్లోకి వచ్చిన ఈ విధానంలో 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ తాజాగా ముగిసింది. దీంతో సంస్థ ఉద్యోగులకు గుబులు పట్టుకుంటున్నది. వేలాది ఉద్యోగులు తమ భవిష్యత్తుపై అనిశ్చితిని చూడాల్సి వస్తున్నది మరి. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ పాలసీ వర్తిస్తుండటం గమనార్హం.ఏమిటీ కొత్త పాలసీ?ఏ ప్రాజెక్టులో భాగస్వామి కాకుండా ఏడాదిలో గరిష్ఠంగా 35 రోజుల కంటే ఎక్కువ రోజులు సంస్థలో పనిచేసే ఏ ఉద్యోగీ ఉండరాదు. అలా ఉన్నైట్టైతే వారి ఉద్యోగం రిస్క్‌లో పడ్డట్టే. ఫ్రెషైర్లైతే ఉద్యోగాల్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అలాగే పైస్థాయి ఉద్యోగులైతే కిందిస్థాయికి దిగజారే వీలున్నది. సీనియర్ ఉద్యోగులకు పదోన్నతులు దక్కకపోవచ్చు. వేతనాలు, ఇతర అలవెన్సుల్లో కోతలుపడే అవకాశాలూ లేకపోలేదు. ఇక ఏడాది కాలవ్యవధిలో ప్రతీ ఉద్యోగి నేరుగా క్లైయింట్ లేదా ప్రాజెక్టుతో కనీసం 225



రోజులు తప్పక పనిచేయాల్సి ఉంటుంది. మిగతా సమయాన్ని ఇంటర్నల్ టాస్క్‌లు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఏఐ–క్లౌడ్ టెక్నాలజీ వంటి కొత్త సాంకేతికతల్ని అందిపుచ్చుకోవడం, ఇతర కార్యకలాపాల కోసం వెచ్చించవచ్చు. ఉద్యోగులేమంటున్నారు? కొత్త పాలసీతో తాము విపరీతమైన ఒత్తిడిలోకి వెళ్లిపోతునామని టీసీఎస్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిక్షణలో తాము నేర్చుకున్న పనుల్లోకి కాకుండా వేరే బాధ్యతల్ని అప్పగిస్తున్నారని వాపోతున్నారు. ఈ క్రమంలో నే ఉద్యోగ భద్రత, పదోన్నతులు, ప్రాజెక్టుల కేటాయింపుల వంటి అంశాల్లో వారికి దిగులు పట్టుకుంటున్నది. 'వినియోగం ఆధారంగా ఉద్యోగుల్ని హేతుబద్ధీకరించడం ఇదే తొలిసారి. ఉద్యోగాల తొలగింపునకే ఇది దారితీయగలదు' అని సోషల్ మీడియా వేదిక రెడిట్‌లో ఓ టీసీఎస్ ఉద్యోగి పేర్కొన్నారు. అలాగే 'టీసీఎస్‌లో నేను ఇటీవలే చేరాను. జావాలో శిక్షణ పొందుతున్నాను. కానీ నెల రోజులు కూడా కాకముందే అందుకు భిన్నంగా సపోర్టింగ్ ప్రాజెక్టులో చేరాలన్న ఒత్తిళ్లు వస్తున్నాయి' అని మరో ఉద్యోగి చెప్తున్నారు.ద్యోగ సంఘాల మాట.టీసీఎస్ కొత్త విధానంపై ఐటీ ఎంప్లాయీస్ యూనియన్.. నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ (ఎన్‌ఐటఈఎస్) తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం జోక్యాన్ని కోరుతూ కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాకు ఓ లేఖను కూడా రాసింది. కంపెనీ పాలసీ అమానవీయంగా ఉందని, ఉద్యోగులు మానసిక క్షోభకు గురయ్యేలా చేస్తున్నదని, ఈ తరహా కఠిన విధానాలను అడ్డుకోవాలని ఇందులో ఎన్‌ఐటీఈఎస్ అధ్యక్షుడు హర్‌ప్రీత్ సింగ్ సలుజా కోరారునిజానికి టీసీఎస్ నూతన విధానం.. పనిచేయని ఉద్యోగులపైనేగాక, నైపుణ్యం ఉండి కూడా తాత్కాలికంగా ప్రాజెక్టులు దొరకని ఉద్యోగుల్నీ శిక్షించేలా ఉందన్నారు. అయితే చాలామంది ఉద్యోగులు ప్రాజెక్టుల్ని ఏండ్ల తరబడి తిరస్కరిస్తూ సొంత పనుల్ని చేసుకుంటున్నారని.. అలాంటివారిని వదిలించుకొని, సమర్థులకు అవకాశాలు రావాలంటే కంపెనీ పాలసీ సరైనదేనంటున్న ఉద్యోగులూ ఉంటున్నారు. ఉద్యోగుల్లో నైపుణ్యాలను పెంచేందుకు కంపెనీ పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నది. తద్వారా బెంచ్ టైమ్‌ను తగ్గించడానికి కృషి చేస్తున్నాం. శిక్షణ, డిమాండ్, నైపుణ్యం ఆధారంగా ఉద్యోగులకు ప్రాజెక్టుల్ని కేటాయిస్తాం. అయినా క్లయింట్ల అవసరాలకు తగ్గట్టుగా ప్రాజెక్టులుంటాయి. మన (ఉద్యోగుల) వ్యక్తిగత ఛాయిస్‌గా ఉండవు. నిజానికి ఎప్పట్నుంచో వేచిచూసిన నిర్మాణాత్మక విధానమే ఈ కొత్త పాలసీ. ఇందులో ఉద్యోగులు తమ కెరియర్ కోసం బాధ్యతాయుతంగా పనిచేయగలుగుతారు.

–కే కృతీవాసన్, టీసీఎస్ సీఈవో, ఎండీ

# నాలుగో టెస్టులో అతడికి చోటిస్తే భారత్‌కు విజయం



ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత్ వెనుకబడింది. మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్టులో గెలిస్తేనే సిరీస్ సొంతమయ్యేది. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉందని అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అయితే, నాలుగో టెస్టులో విజయం సాధించేందుకు కుల్‌దీప్ యాదవ్‌ను రంగంలోకి దించాలని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ సూచించాడు.టీమిండియా స్క్వాడ్‌లో భాగమైనప్పటికీ కుల్‌దీప్‌కు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఇంకా చోటు దక్కలేదు. ఇప్పటి వరకూ అతడు ఇంగ్లండ్‌పై ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో కుల్‌దీప్‌ను రంగంలోకి దించాలని క్లార్క్ సూచించాడు. 'ఇండియా అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా జడేజా ప్రదర్శన అద్భుతం. అయితే నేనొక విషయం బహిరంగంగా చెప్పదలుచుకున్నాను. ప్లేయింగ్ ఎలెవెన్‌లో కుల్‌దీప్‌కు చోటివ్వాలి. అతడిని రంగంలోకి దించండి. ఎలాగొలా ఈ పని చేయండి"వాస్తవానికి వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అవసరమైనప్పుడు రన్స్ కూడా స్కోర్ చేశాడు. ఇక జడేజా పర్‌ఫార్మెన్స్ అద్భుతం. ఎన్నో సందర్భాల్లో జట్టుకు అండగా నిలిచాడు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, మూడో టెస్టులో అతడికి మరో ఎండ్‌లో మద్దతుగా ఎవరైనా ఉంటే బాగుండేది. అతడికీ ఇదే అనిపించి ఉంటుంది' అని అన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ 22 పరుగుల స్వల్ప తేడాతో ఓటమి చవి చూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్లార్క్ సూచనను గిల్, గంభీర్ స్వీకరిస్తారో లేదో తెలియాల్సి ఉంది.ఇక మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టులో బుమ్రా అందుబాటులోకి వస్తాడా రాడా అన్న అంశంపై కూడా ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సిరీస్‌లో భారత్ గెలవాలంటే నాలుగో టెస్టులో భారత్‌కు విజయం తప్పనిసరి. అయితే, బుమ్రాను బరిలోకి దించేందుకు టీమిండియా కూడా సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. 'చివరి రెండు టెస్టుల్లో ఏదోకదాంట్లో అతడిని రంగంలోకి దించుతాము. కీలకమైన నాలుగో టెస్టులోనే బుమ్రాను దింపే అవకాశం ఉంది. అయితే, ఈ విషయంపై మాంచెస్టర్‌లోనే నిర్ణయం తీసుకుంటాము' అని అసిస్టెంట్‌కోచ్ రియన్ టెన్ డోస్కాటే తెలిపాడు.

# 'మై బేబి' రివ్యూ తమిళ సూపర్ హిట్ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందా




నటీనటులు: ఆథర్వ, నిమిషా సజయన్, చేతన్, బాలాజీ శక్తివేల్, రమేష్ తిలక్, మహ్మద్ జీషన్ అయ్యూబ్ తదితరులుదర్శకత్వం: నెల్సన్ వెంకటేశన్ నిర్మాత: సురేష్ కొండేటి సహ నిర్మాత: సాయి చరణ్ తేజ పుల్లాసినిమాటోగ్రఫీ: పార్తీపన్ ఎడిటింగ్: వీజే సాబు జోసెఫ్ మ్యూజిక్: జిబ్రాన్ వాయిబోదా (బీజీఎం) బ్యానర్: సురేష్ కొండేటి ఫిలింస్, ఒలంపియా మూవీస్ ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో తెలుగులోకి విడుదల చేశారు. నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో తమిళ నటుడు అథర్వ మలయాళం నటి నిమిషా సజయన్ కీలక పాత్రల్లో నటించారు. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి విజయ వంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి మై బేబీ అంటూ రావడంతో ఈ సినిమా ఎలా ఉందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతమేరకు ఆకట్టుకుందో రివ్యూలో చూద్దాం. కథ ఈ చిత్రం ఆనంద్ (అథర్వ), దివ్య (నిమిషా సజయన్) అనే జంట చుట్టూ తిరుగుతుంది. ఆనంద్ తన ఫస్ట్ లవ్ ఫెయిల్ అవ్వడం వలన మందుకి బానిసగా మారతాడు. మరోవైపు దివ్య బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటుంది. వీరిద్దరికి అనుకో కుండా పెళ్లి జరుగుతుంది. అయితే ఆనంద్ దివ్య మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆమెను ప్రేమిస్తాడు. వారిద్దరూ సంతోషంగా జీవిస్తారు. ఈ క్రమంలోనే దివ్య గర్భవతి అవుతుంది, వారికి ఒక బాబు పుడతాడు. అయితే బిడ్డ పుట్టిన కొన్ని నిమిషాలకే, ఆ బిడ్డ తమది కాదని, ఎవరో ఆసుపత్రిలో మార్చే శారని దివ్య పదేపదే చెబుతుంది. ఆమె మాన సిక స్థితి కారణంగా మొదట ఎవరూ ఆమె మాటలు నమ్మరు. కానీ ఆనంద్ తన భార్య మాటలను నమ్మి, నిజం తెలుసుకోవడానికి బయలుదేరతాడు. ఆనంద్ తన బిడ్డను కనుగొనడానికి వెళ్లిన క్రమంలో పిల్లలను కిడ్నాప్ చేసి అమ్ముకునే ఒక పెద్ద నెట్‌వర్క్‌ను కనుగొంటాడు. అయితే ఈ నెట్‌వర్క్‌ని నడిపిస్తుంది ఎవరు. ఆనంద్ ఈ నెట్‌వర్క్‌ని ఎలా కనిపెట్టాడు. దివ్య తనకి పుట్టిన బిడ్డని మార్చేశారు అని ఎలా తెలుసుకు ంటుంది అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. విశ్లేషణతమిళంలో ఘన విజయం సాధించిన చిత్రాన్ని తెలుగులోకి మై బేబీ పేరుతో డబ్బింగ్ చేసి విడుదల చేశారు నిర్మాతలు. ఈ సినిమా విషయానికి వస్తే దర్శకుడు నెల్సన్ వెంకటేశన్ ఎంచుకున్న కథాంశం అత్యద్భుతంగా ఉందని చెప్పవచ్చు. ఆ కథాంశాన్ని తెరపైకి తీసుకురావడానికి ఆయన చేసిన పరిశోధన, దాన్ని సన్నివేశాలుగా మలిచిన తీరు అద్భుతంగా ఆకట్టుకుంటుంది. కథ అనుక్షణం ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా సాగుతూ అనేక మలుపులు తిరుగుతుంది. ప్రేక్షకుడిని చివరి వరకు ఊపిరి బిగబట్టి చూసేలా దర్శకుడు నెల్సన్ వెంకటేశన్. సినిమాలో ఒక్క సన్నివేశం కూడా అనవసరం అని చెప్పడానికి వీలు లేకుండా ప్రతి ఫ్రేమ్ చాలా చక్కగా రూపొందించారు. నటీనటులపెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే, ఈ సినిమా కథలో ఆనంద్‌గా అథర్వ, దివ్యగా నిమిషా సజయన్, మరియు కానిస్టేబుల్‌గా బాలాజీ శక్తివేల్ల నటన హైలైట్‌గా నిలిచింది. బ్రేకప్ అయిన ప్రేమికుడిగా, బిడ్డను కోల్పోయిన తల్లి వేదనను అర్థం చేసుకుని న్యాయం చేయాలనుకునే భర్తగా, అలాగే తన కన్నబిడ్డను కాపాడుకోవ డానికి ఎంతకైనా తెగించే తండ్రిగా అథర్వ నటన చాలా బాగుంది. నటనతో పాటు యాక్షన్ సీన్లలో కూడా అద్భుతంగా రాణిం చాడు. మానసిక సమస్యతో బాధపడే యువతిగా, పుట్టిన కొడుకు దక్కని తల్లిగా నిమిషా సజయన్ అద్భుతంగా నటించింది. ఇక అథర్వ కు తోడుగా కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన బాలాజీ శక్తివేల్, తన ఫీల్‌గుడ్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాను కొత్త జోన్‌లోకి తీసుకెళ్లాడు. మహ్మద్ జీషన్ అయ్యూబ్ పాత్ర నిడివి తక్కువే అయినా, గుర్తుండిపోయే నటనను ప్రదర్శించాడు. టెక్నికల్ జీబ్రాన్‌కు ఫుల్ మార్కులు వేయాల్సి ందే. ముఖ్యంగా సెకండాఫ్ ఎమోషనల్ సీన్లలో, యాక్షన్ సన్నివేశాల్లో, అలాగే క్లైమాక్స్‌లో వచ్చే టెంపుల్ ఎపిసోడ్‌లో మ్యూజిక్‌తో జీబ్రాన్ అరిపించేశాడు. ఇక సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ కూడా తాము ఏ మాత్రం తక్కువ కాదనే విధంగా సినిమాను పరుగులు పెట్టించాయి. ఈ సినిమాలో ప్రొడక్షన్ వాల్యూస్ చాలా ఉన్నతంగా ఉన్నాయి. అలాగే పాత్రలకు నటీనటుల ఎంపిక చాలా బాగుంది. చివరిగా స్క్రీన్ మీద నుంచి తల తిప్పకుండా చూసేలా ఈ సినిమా ఉంటుంది. చాలా రోజుల తర్వాత ఒక మంచి కంటెంట్ ఉన్న సినిమా చూశాను అనే భావన మీకు కూడా కలుగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను చూసి మంచి అనుభూతిని పొందండి.

# మోనికా బెల్లూచి సాంగ్ కోసం పూజా హెగ్డే కష్టాలు



సినిమాల్లో చూసేటప్పుడు కలర్‌ఫుల్‌గా, ఎంటర్‌టైనింగ్‌గా కనిపించే పాటల వెనుక అసలు కథ వేరే ఉంటుంది. ఆ డ్యాన్స్ లు, కాస్ట్యూమ్స్, విజువల్స్ క్రియేట్ చేయడానికి ఆర్టిస్టులు పడే కష్టం గురించి తక్కువమంది మాత్రమే ఆలోచిస్తారు. అలాంటి ఒక అద్భుతమైన పాటగా తాజాగా సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న 'కూలీ' సినిమాలోని స్పెషల్ సాంగ్ "మోనికా బెల్లూచి" నిలిచింది. ఈ పాటలో పూజా హెగ్డే మెరిసిపోతుండగా, ఆమెకు జతగా సౌబిన్ షాహిర్ కూడా స్టెప్పులు వేసినారు. ఇప్పటికే పాటకు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 20 మిలియన్లకు పైగా వ్యూస్ రావడంతో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ పాటకు వస్తున్న విశేష స్పందనపై పూజా హెగ్డే తన సోషల్ మీడియా ఖాతాలో భావోద్వేగంతో కూడిన పోస్ట్ పెట్టింది. ఈ పాట తన కెరీర్‌లో ఫిజికల్‌గా చాలా కష్టపడ్డ పాట అని చెప్పిన పూజా, కాలు బెణికిన తర్వాత చేసిన ఫస్ట్ సాంగ్ ఇదే అని పేర్కొన్నారు. తీవ్రమైన ఎండ, వేడి, దుమ్ము మధ్య ఈ పాటను షూట్ చేయాల్సి వచ్చిందని, అయినా ఆ కష్టాలు ప్రేక్షకులకు కనిపించకుండా గ్లామర్‌ను మాత్రమే పంచేందుకు తాను తన శక్తిమేర కృషి చేసినట్టు తెలిపారు. ఈ పాటను శివరాత్రి రోజున షూట్ చేసినట్టు పేర్కొంది. ఆ రోజు తాను ఉపవాసంగా ఉన్నప్పటికీ ఎటువంటి వెనుకడుగు వేయకుండా పూర్తి డెడికేషన్‌తో పని చేసినట్లు పూజా తెలిపారు. "ఈ పాటకు నా బెస్ట్ ఇచ్చాను%" % థియేటర్లలో ఈ పాట వస్తే అందరూ స్టెప్పులు వేస్తారు! అంటూ అభిమానులను ఉత్సాహపరిచారు. పూజా హెగ్డే నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటు పాటకి ఉన్న బీట్స్ ఈ పాటను మాస్ సాంగ్‌గా మార్చాయి. యువత మాత్రమే కాకుండా ఫ్యామిలీ ఆడియెన్స్‌లో కూడా ఈ పాటకు క్రేజ్ పెరుగుతోంది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ ఆగస్ట్ 14న థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ సినిమాలో రజినీకాంత్‌తో పాటు ఉపేంద్ర, నాగార్జున, ఆమిర్ ఖాన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా మీద ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. 'మోనికా బెల్లూచి' సాంగ్ హైప్ సినిమాకు మరింత బజ్ తెచ్చింది.

# మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రె టీల జాబితాలను విడుదల చేస్తుందన్న విష యం తెలిసిందే. ఈ క్రమంలోనే జూన్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్ దక్కించుకు న్నాడు. ఆయన తర్వాత ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మూడో స్థానం సంపాదించారు. పుష్ప సిరీస్‌తో ఆయనకు దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో, తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఐదో స్థానంలో నిలిచారు. అలాగే మహేశ్ బాబు 6 స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో, రామ్ చరణ్ 8వ స్థానంలో, అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానంలో నిలిచారు. హీరోయిన్‌లలో స్టార్ సమంత మరోసారి అగ్రస్థానం సంపాదించి తనకు ఎదురు లేదని నిరూపించుకుంది. సమంత తర్వాత 2వ స్థానంలో అలియాభట్,






3వ స్థానంలో దీపిక పదుకొణె, 4వ స్థానంలో త్రిష, 5వ స్థానంలో కాజల్ అగర్వాల్, 6వ స్థానంలో సాయిపల్లవి, 7వ స్థానంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, 8వ స్థానంలో రష్మిక మందన్న, 9వ స్థానంలో కీర్తి సురేష్, 10వ స్థానంలో మిల్కీ బ్యూటీ తమన్నా నిలిచారు.

# 'విశ్వంభర' స్టోరీ లైన్ చెప్పిన దర్శకుడు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిసు ్తంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మి స్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా స్టోరీ లైన్‌ని తాజాగా పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. మన పురాణాల ప్రకారం మొత్తం 14



లోకాలు (పైన 7, కింద 7) ఉన్నాయి. ఇందులో యమలోకం, స్వర్గలోకం, పాతాళ లోకం వంటి లోకాలను ప్రేక్షకులు ఇప్పటికే చూశారని.. అయితే 'విశ్వంభర' సినిమాలో వీటన్నింటినీ దాటి పైకి వెళ్లాను. బ్రహ్మదేవుడు కొలువై ఉండే సత్యలోకం నేను చూపించబో తున్నా. ఈ 14 లోకాలకు సత్యలోకమే మూలం. ఈ సినిమా కథ విషయానికి వస్తే, హీరో నేరుగా ఆ సత్యలోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తీసుకువస్తాడు? అనేదే ఈ 'విశ్వంభర' కథ.

# యనతో నటించడం నా అదృష్టం



పవన్ కల్యాణ్‌తో కలసి నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్ సినిమా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవుతుంది. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే...పవన్ కల్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. ఈ ప్రయాణంలో ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నా' అని అన్నారు హీరోయిన్ నిధి అగర్వాల్. ఆమె కథానాయికగా నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెల 24న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిత్ర విశేషాలు పంచుకొన్నారుఈ సినిమాలో నా పాత్ర పేరు 'పంచమి'. చాలా శక్తిమంతమైన పాత్ర అది. పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు. పవన్ కల్యాణ్‌కి, నాకు మధ్య వచ్చే సన్నివేశాలు బాగుంటాయి. ఏ.ఎం.రత్నం గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్ళు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ట్రైలర్ రాకముందు కొందరు ఈ సినిమా ఎలా ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అందరి అనుమానాలను ట్రైలర్ పటాపంచలు చేసింది. ఈ సినిమాలో భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించింది .పీరియాడికల్ సినిమాలకు కీరవాణి పెట్టింది పేరు. పైగా ఆస్కార్ విజేత. వీరమల్లుకి అద్భుతమైన సంగీతం అందించారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. 'తార తార', 'కొల్లగొట్టి నాదిలే' పాటలు నాకు బాగా నచ్చాయి.

# రామాయణలో సీత పాత్రకి సాయి పల్లవినే తీసుకోవడానికి కారణం ఏంటి

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్య మానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో రామాయణం 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నా రు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. 2026 దీపావళి కాను కగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు .ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, టెక్నికల్ టీమ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీవల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం



ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలి పారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయ డం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అంద ంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నా రు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామా యణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కాను ంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టెక్నాలజీతో తీసుకురాబోతున్నారు మేకర్స్.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com